


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 160 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 17 అక్టోబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


# డిసెంబరు 1 నుంచి 9వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు



- తెలంగాణ కేబినెట్ భేటీ..
- పలు కీలక అంశాలకి ఆమోదం
- బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చ
- న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం
- రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు
- జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రి మండలి సమావేశం ఏర్పాటు అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించినట్లు సమాచారం. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన slp డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. - మిగతా3లో



## మీడియా ముందుకు వెళ్లకండి.. కూర్చుని మాట్లాడుకుందాం

- కొండా సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్!
- ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి మీనాక్షి నటరాజన్ సూచన
- సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ బెదిరించినట్లు ఆరోపణలు
- దీంతో ఓఎస్డీగా సుమంత్‌ను తప్పించిన ప్రభుత్వం

హైదరాబాద్

"మీడియా ముందుకు వెళ్లవద్దు. కూర్చుని మాట్లాడుకుందాం" అని తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని మంత్రికి నటరాజన్ సూచించారు. కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్ కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో ఆయనపై చర్యలు తీసుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో - మిగతా3లో



## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ

- మరో 140 మంది లొంగు'బాట'
- నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం
- బైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి
- ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు.




## లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు

- పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం.
- బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి
- అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు.



## వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!

- వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయి
- సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారు
- మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే.




## నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు

- రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారు
- భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నాం
- నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలి
- హోంమంత్రి అమిత్ షా

# తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్

- జీవో నెంబర్ 9పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయాలని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నిరాకరణ
- తమ తీర్పుతో హైకోర్టు విచారణపై ప్రభావం పడొచ్చు
- ఈ దశలో పిటిషన్‌ను స్వీకరించబోం
- మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలి
- కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చు
- హైకోర్టులో విచారణ యథాతథంగా కొనసాగుతుంది




ఢిల్లీ

బీసీ రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. జీవో నెంబర్ 9పై హైకోర్టు విధించిన స్టేను ఎత్తేయాలని దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు నిరాకరించింది. గురువారం వాడి వేడి వాదనల అనంతరం.. తమ తీర్పుతో హైకోర్టు విచారణపై ప్రభావం పడొచ్చని, ఈ దశలో పిటిషన్‌ను స్వీకరించబోమని చెబుతూ ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలే చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట తెలంగాణ ప్రభుత్వం జీవో నెంబర్ 9ని జారీ చేసింది. అయితే తెలంగాణ హైకోర్టు ఆ జీవోపై స్టే విధిస్తూ.. విచారణ ఆరు వారాలకు వాయిదా వేసింది. ఈలోపు రిజర్వేషన్ల పరిమితి మీరకుండా ఎన్నికలు నిర్వహించుకోవచ్చని - మిగతా3లో

## బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు



- బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు
- తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నాం
- బంద్ విజయవంతం కావాలి
- అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు.

హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రకస్తే లేదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. గాంధీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సమావేశం అనంతరం మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ' కుల సర్వేకు ఆద్యులు రాహుల్ గాంధీ. స్వాతంత్ర్యం అనంతరం శాస్త్రీయ బద్ధంగా కుల సర్వే నిర్వహించి అఫిషియల్ డాక్యుమెంట్ ఇచ్చాం. కామారెడ్డి డిక్లరేషన్‌కే కట్టుబడి ఉన్నాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. తెలంగాణ బీసీ జేఏసీ బంద్‌కు - మిగతా3లో




## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం


- ట్రంప్ వ్యాఖ్యల్యపై రష్యా రెస్పాన్స్
- రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నది
- దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నది
- రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుంది

## గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

- గుజరాత్ మంత్రులంతా రాజీనామా..
- శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది



# నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగ్గ రోజు



నక్సలిజంపై పోరులో ఇది గుర్తుంచుకోదగిన రోజు అని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. మావోయిస్టు పార్టీ కి దశాబ్దాలపాటు అత్యంత కీలకనేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు బుధవారం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ లో సరెండర్ అయ్యారు. ఈ విషయాన్ని చెబుతూ అమిత్ షా పై వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. బుధవారం ఛత్తీస్‌గఢ్‌లో 27మంది, మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. గత రెండు రోజుల వ్యవధిలో 258 మంది మావోయిస్టులు లొంగిపోయారని తెలిపారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని, ఇంకా తుపాకీ కొనసాగించాలనుకొనే వారు మాత్రం భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు తమ ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అమిత్ షా పునరుద్ఘాటించారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తి పొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం ఉందని, దాన్ని భద్రతాదళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ సర్కార్ ఏర్పాడిన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా.. 1785మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మరో 477 మంది ఎన్‌కౌంటర్‌లలో మరణించారని చెప్పారు.

# లాలూకు రాహుల్ ఫోన్.. సీట్ల ఒప్పందంపై మంతనాలు




**న్యూఢిల్లీ:** బీహార్‌లో నవంబర్‌లో జరగనున్న ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో రాజకీయపార్టీల్లో సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష కూటమిలో సీట్ల కేటాయింపు చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. దీనిని పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే గురువారం రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌తో నేరుగా మాట్లాడారని పార్టీ వర్గాలు తెలిపాయి. పోటీ విషయంలో ఒక ఒప్పందాన్ని ఖరారు చేయాలని ఇరు పార్టీలు లక్ష్యంగా పెట్టుకున్నాయని సమాచారం. బీహార్ ఎన్నికలకు సంబంధించి మొదటి దశ నామినేషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. అయినప్పటికీ కీలక మిత్రపక్షాలైన ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఇంతవరకూ సీట్ల కేటాయింపు విషయంలో ఏకాభిప్రాయం కుదరలేదు. తొలుత ఆర్జేడీ తన మిత్రపక్షం కాంగ్రెస్‌కు 52 సీట్లు ఇచ్చింది. అయితే దానిని కాంగ్రెస్ తిరస్కరించింది. కనీసం 60 నియోజక వర్గాలు కావాలని పట్టుపట్టింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నేతలు– ఆర్జేడీ మధ్య చర్చలు నిలిచిపోయినట్లు సమాచారం. దీంతో రెండు పార్టీల జాతీయ నాయకత్వం సీట్ల ప?త్రిష్టంభనను తొలగించేందుకు రంగంలోకి దిగింది. అయితే ఆర్జేడీ నేతలు కాంగ్రెస్ 61 సీట్ల డిమాండ్‌ను నెరవేర్చడానికి ముందుకు వచ్చినప్పటికీ, కాంగ్రెస్ పట్టుబట్టిన కొన్ని కీలక నియోజకవర్గాలపై విభేదాలు మొదలయ్యాయని సమాచారం. నర్కటియగంజ్, వాసాలిగంజ్, కహల్గావ్ స్థానాలలో పోటీ విషయంలో ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. చైన్పూర్, బచ్వారాలలో ఇదే పరిస్థితి నెలకొన్నదని సమాచారం. కాగా రాహుల్ గాంధీ తాను చేపట్టిన ఓటరు అధికార్ యాత్ర రాష్ట్రంలో తమకు అవకాశాలను పెంచుతుందని నమ్ముతూ మరిన్ని సీట్లు కోరుతున్నారని తెలుస్తోంది. మీడియాకు ?ప్రాథమికంగా తెలిసిన సమాచారం ప్రకారం కాంగ్రెస్ 61 సీట్లతో సరిపెట్టుకునేందుకు అంగీకరించింది. ఇది 2020లో పోటీ చేసిన 70 సీట్ల కంటే తొమ్మిది సీట్లు తక్కువ. ఆ సమయంలో కాంగ్రెస్ 19 సీట్లను మాత్రమే గెలుచుకుంది. నాటి ఎ?న్నికల్లో ఆర్జేడీ 144 స్థానాల్లో పోటీ చేయగా, 75 మంది అభ్యర్థులు గెలిచారు. ఇదిలా ఉండగా సీట్ల కేటాయింపు ఇంకా జరగకముందే బుధవారం రాత్రి కాంగ్రెస్ తమ అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించిది. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బుధవారం రాఘోపూర్ అసెంబ్లీ స్థానం నుండి నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కాంగ్రెస్ తమ అభ్యర్థులను తొలి జాబితాను ప్రకటించడం గమనార్హం.

## భారత ఆర్థిక వ్యవస్థకు మా చమురు చాలా ముఖ్యం..



భారతదేశం ఇంకా ఎంతోకాలం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకోబోదని, ఈ విషయంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా స్పందించింది. భారత ఆర్థిక వ్యవస్థకు రష్యా చమురు ఎంతో ముఖ్యమని రష్యా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. రష్యా డిస్కౌంట్‌పై భారత్‌కు చమురు ఎగుమతి చేస్తున్నదని, దాంతో ఆ దేశానికి ఆర్థికంగా ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని అన్నారు. కాగా రష్యా చమురు దిగుమతి చేసుకుంటుం దన్న కారణంగా ట్రంప్ భారత్‌పై భారీగా సుంకాలు విధించారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంతో ఉక్రెయిన్‌తో యుద్ధానికి రష్యా సాయపడినట్లు అవుతుందని, కాబట్టి రష్యా చమురును కొనుగోలు చేయడం మానుకోవాలని అమెరికా హెచ్చరిస్తూ వచ్చింది. అయితే అమెరికా హెచ్చరికలను భారత్ పట్టించుకోకపోవడంతో అదనపు సుంకాలు వేసింది. తాజాగా రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపేస్తానని మోదీ హామీ ఇచ్చినట్లు ట్రంప్ చెప్పడం చర్చనీయాంశమైంది.

# వెనెజువెలాలో సీఐఏ రహస్య ఆపరేషన్‌కు ట్రంప్ గ్రీన్ సిగ్నల్!



అమెరికాలోకి అక్రమంగా మాదక ద్రవ్యాలు రావడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కరేబియన్ సముద్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా పడవలపై ఇటీవల అమెరికా సైన్యం పలుమార్లు దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక విషయం బయటపెట్టారు. వెనెజువెలా లో రహస్య కార్యకలాపాలు నిర్వహించేందుకు తాను సీఐఏకి అధికారికంగా అనుమతిచ్చినట్లు తెలిపారు. బుధవారం ఓవెల్ కార్యాలయంలో మాట్లాడుతూ ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే దానిపై స్పష్టతనిచ్చారు. వెనెజువెలా నుంచి పెద్ద మొత్తంలో మాదకద్రవ్యాలు వస్తున్నాయన్నారు. సముద్రం ద్వారా వస్తున్న వాటిని అడ్డుకోవడంతో పాటు ఆ దేశ ప్రజలు ఇక్కడ నేరాలకు పాల్పడి యూఎస్ జైళ్లలో ఉంటున్నారన్నారు. ఈ క్రమంలో వారు మరిన్ని దాడులకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక, వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోపై చర్యలు తీసుకొనే అధికారం సీఐఏకు ఉందా అనే ప్రశ్నకు స్పందించేందుకు ట్రంప్ నిరాకరించారు. ట్రంప్ ప్రకటనకు ముందే ది న్యూయార్క్ టైమ్స్ ఈ విషయాన్ని వెల్లడించింది. ట్రంప్ చర్యలను డెమోక్రటిక్ సెనెటర్ జీన్ షాహీన్ తప్పుబట్టారు. మాదక ద్రవ్యాలపై కఠిన చర్యలకు తాను మద్దతిస్తానన్నారు.

కానీ, కాంగ్రెస్ అనుమతి తీసుకోకుండా ఆ దేశంలో రహస్య కార్యకలాపాల కోసం సీఐఏకు అధికారం ఇవ్వడంతో పాటు పడవలపై దాడులు చేయించడం సరికాదన్నారు. ట్రంప్ పరిపాలన అమెరికాను మరొక సంఘర్షణలోకి నడిపిస్తోందని ఆందోళన వ్యక్తంచేశారు. వెనెజువెలా ముఠాల నుంచి మాదక ద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటినుంచి చెబుతున్నారు. ఆ ముఠాలను అంతం చేసేందుకు ఇటీవల సైన్యాన్ని రంగంలోకి దింపారు. కరేబియన్ సముద్రంలో భారీ యుద్ధ నౌకలు, జలాంతర్గాములు, అత్యాధునిక ఫైటర్‌జెట్‌లను మోహరించారు. ఇప్పటివరకు యూఎస్ దళాలు ఐదు పడవలను ధ్వంసం చేశాయి. తమ దళాలు జరిపిన దాడుల్లో పలువురు మరణించారంటూ ట్రంప్ స్వయంగా పేర్కొన్నారు.

## దెబ్బకు పరార్.. పాక్ సైనికుల దుస్తులను బహిరంగంగా ప్రదర్శించిన తాలిబన్లు


**న్యూఢిల్లీ :** అఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత ఆ దేశ విదేశాంగ మంత్రి తొలిసారిగా భారత్‌లో పర్యటించారు. దీంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ పునరుద్ధరించాయి. అయితే దీనిపై దాయాది పాకిస్థాన్ తన అక్కసును వెళ్లగక్కింది. తాలిబన్లు భారత్‌కు దగ్గరవుతుండటంతో ఆగ్రహించిన పాక్ పాలకులు తమ సైన్యాన్ని ఉసిగొల్పారు. అఫ్ఘాన్‌లోని కాందహార్ ప్రావిన్సు, పాక్‌లోని బలోచిస్థాన్ ప్రాంతం మధ్య ఉన్న కీలక సరిహద్దు జిల్లా స్పిన్ బోల్డక్‌లో మంగళవారం అర్ధరాత్రి పాక్ సైనికులు దాడులకు పాల్పడ్డారు. దీంతో 15 మంది మరణించగా, 100 మందికిపైగా గాయపడ్డారని అఫ్ఘాన్ పాలకులు ప్రకటించారు.దీనికి ప్రతిగా తాలిబన్ బలగాలు పాక్ సైనికులపై దాడులకు దిగాయి. పాకిస్థాన్‌లోని చమన్ జిల్లా, అఫ్ఘాన్‌లోని బోల్డక్ జిల్లాలో ఉభయ దేశాలకు చెందిన సైనిక దళాలు పరస్పరం కాల్పులు జరుపుకున్నారు. మరోవైపు స్పిన్ బోల్డక్‌లో తమ సైనిక స్థావరాలపై దాడి చేసేందుకు పాక్ సైన్యం ఉపయోగించిన యుద్ధ ట్యాంకును స్వాధీనం చేసుకున్న తాలిబన్ బలగాలు, పాక్ సైనిక ఔట్‌పోస్టుపై మెరుపు దాడి చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ సందర్భంగా పాక్ సైనికులు పరారైనట్లు, కొంత మందిని బంధించినట్లు, భారీగా ఆయుధాలు, ఆహార పదార్థాలను స్వాదీనం చేసుకున్నట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.తాజాగా ఆ వార్తలు నిజమేనని, తమ దెబ్బకు పాక్ సైనికులు పరారయ్యారని తాలిబన్ సైన్యం నిరూపించింది. తాము స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, ఆహార పదార్థాలు, పాక్ సైనికుల దుస్తులు, ఇతర సామాగ్రిని అఫ్ఘాన్ సైనికులు నంగర్‌హార్ ప్రావిన్స్‌లో బహిరంగంగా ప్రదర్శించారు. పాక్ సైనికుల ప్యాంట్లను ప్రదర్శిస్తూ.. ఆ దేశానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ దృశ్యాలను అఫ్ఘానిస్థాన్‌లోని బీబీసీ జర్నలిస్టు దౌద్ జున్బిష్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా పాక్ సైన్యం విడిచిపెట్టిన అవుట్‌పోస్టుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న ప్యాంట్‌లను తాలిబాన్ ప్రదర్శిస్తున్నదని ఆయన రాసుకొచ్చారు.

## గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు

### విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్

**న్యూఢిల్లీ :** గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా 2030 కామన్‌వెల్త్ క్రీడలు జరగనున్నాయి. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఇవాళ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆయన తన ఎక్స్ అకౌంట్ వేదికగా ఈ అంశాన్ని ప్రకటించారు. 2030లో జరిగే కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇది భారత దేశానికి, గుజరాత్‌కు గర్వకారణమన్నారు. ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాల కల్పనకు, క్రీడా టాలెంట్‌ను వెలికి తీసేందుకు ప్రధాని మోదీ విజన్ నిదర్శనంగా పనిచేస్తుందన్నారు. అయితే 2036లో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించాలనుకుంటున్న భారత్‌కు.. కామన్‌వెల్త్ క్రీడల నిర్వహణ ఓ ప్లాట్‌ఫామ్‌గా నిలిచే అవకాశం ఉన్నది. నవంబర్ 26వ తేదీన స్కాట్‌లాండ్‌లోని గ్లాస్‌గోవ్‌లో జరగనున్న జనరల్ అసెంబ్లీ సమావేశాల్లో అహ్మదాబాద్ అంశాన్ని పరిశీలించనున్నారు.భారత్ 2010లో ఢిల్లీ వేదికగా కామన్‌వెల్త్ క్రీడలను నిర్వహించింది. అయితే ఆ క్రీడలపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. సరైన ప్లానింగ్ జరగలేదన్నారు. మౌళిక సదుపాయాల కల్పనలో జాప్యం జరిగిందన్నారు. అవినీతి ఆరోపణలు కూడా వచ్చాయి.

## గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ




**అహ్మదాబాద్:** గుజరాత్ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ శుక్రవారం జరుగనున్నది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర మంత్రులంతా గురువారం రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాత్రమే రాజీమానా చేయలేదు. మంత్రివర్గంలో ఏకైక సభ్యుడిగా ఆయన కొనసాగుతున్నారు. గురువారం సాయంత్రం సీఎం నివాసంలో కీలక సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్, సీఎం భూపేంద్ర పటేల్ పాల్గొన్నారు. మంత్రులందరిని వ్యక్తిగతంగా వారు కలిశారు. కేంద్ర నాయకత్వం నిర్ణయాన్ని వివరించి వారి నుంచి రాజీనామాలు స్వీకరించారు. కాగా, సీఎం భూపేంద్ర పటేల్ ఈ రాత్రికి గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌ను కలువనున్నారు. మంత్రుల రాజీనామాలను అధికారికంగా సమర్పిస్తారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు గుజరాత్ కొత్త మంత్రివర్గం ఏర్పడనున్నది. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది. మరోవైపు ఐదారు మంది మంత్రులకు కొత్త మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు తెలుస్తున్నది. మిగిలిన పదవులను కొత్తవారితో భర్తీ చేయనున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు కుల, ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని సమతుల్యం చేయడం, ప్రభుత్వంలో కొత్త శక్తిని నింపేందుకు బీజేపీ విస్తృత వ్యూహంలో భాగంగా మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ



**బీజాపూర్:** మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఆ పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ అభయ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట బుధవారం లొంగిపోగా... అదే బాటలో మరో అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న కూడా ఇవాళ లొంగిపోయారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్‌లో సీనియర్ నాయకులు రూపేష్, రనిత సహా 140 మంది మావోయిస్టులు లొంగిపోయేందుకు సిద్ధమయ్యారు. కేంద్ర కమిటీ సభ్యుడు రూపేష్, మాడ్ డివిజన్ కార్యదర్శి రనిత, ఇద్దరు %ణఖ్గాజ% సభ్యులు, 15 మంది %ణఎజ% సభ్యులు సహా మొత్తం 140 మంది మావోయిస్టులు లొంగిపోవడానికి భైరామ్‌గఢ్ వైపు వెళుతున్నారు. వారు ఇంద్రావతి నది అవతలి వైపుకు చేరుకుంటారు. నక్సలైట్లందరూ లొంగిపోవడానికి 70కి పైగా ఆయుధాలను తీసుకువస్తున్నట్లు సమాచారం. భైరామ్‌గఢ్ నుండి ఇంద్రావతి నదిపై ఉన్న ఉస్పారి ఘాట్ వరకు భద్రతా దళాలు గట్టి భద్రతను మోహరించాయి. ఉస్పారి ఘాట్ మార్గంలో బయటి వ్యక్తులెవరినీ ప్రయాణించడానికి అనుమతించడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వరుస ఆపరేషన్‌లతో మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. లొంగుపోక తప్పడం లేదు. కేంద్రంతో చర్చలు జరపాలని పదే పదే యత్నించినా అది విఫలం కావడంతో ఇక లొంగుబాటు ఒక్కటే సరైన మార్గమని ఎంచుకున్న వందల సంఖ్యలో మావోయిస్టులు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేస్తున్నారు. గత రెండు రోజులుగా అగ్రనేతలతో సహా 283 మంది మావోయిస్టులు తాము చేతపట్టిన తుపాకులను, నమ్ముకున్న అడవుల్ని వదిలి సాధారణ జీవితం గడపడానికి సిద్ధమవుతున్నారు.

## బావిలో చనిపోయిన పావురాలు.. కలుషిత నీరు తాగి 60 మందికి అస్వస్థత



**భోపాల్:** చనిపోయిన పావురాలు బావిలో కనిపించాయి. దీంతో కలుషితమైన ఆ బావిలోని నీటిని తాగి 60 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రాజోలా గ్రామంలోని బావిలో నాలుగు పావురాల కళేబరాలు కనిపించాయి. దీని వల్ల అందులోని నీరు కలుషితమైంది. కాగా, ఆ బావిలోని నీటిని రాజోలా గ్రామస్తులకు సరఫరా చేశారు. ఈ నేపథ్యంలో ఆ గ్రామంలోని 150 కుటుంబాల్లో 60 మంది వాంతులు, విరేచనాలతో అస్వస్థత చెందారు. ఈ విషయం తెలిసి అధికారులు వెంటనే స్పందించారు. ఆ గ్రామానికి చేరుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 120 మంది రోగులకు మందులు అందజేశారు. మరోవైపు ఆ బావిలో చనిపోయిన నాలుగు పావురాలను గుర్తించినట్లు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ హేమకరణ్ ధ్రువే తెలిపారు. ఆ బావి నుంచి నీటి నమూనాలు సేకరించగా కలుషితమైనట్లు తేలిందని చెప్పారు. వెంటనే ఆ బావిని మూసివేసినట్లు తెలిపారు. బావిలోని నీటిని మారుస్తామని అన్నారు. నిర్లక్ష్యం వహించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి, పంపు ఆపరేటర్లపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వైద్య శిబిరాన్ని మరో రెండు రోజులు కొనసాగిస్తామని వెల్లడించారు. కాగా, ఇదే చింద్వారా జిల్లాలోని పలు గ్రామాల్లో ఇటీవల కోల్డ్‌రిఫ్ దగ్గు మందు వల్ల కిడ్నీలు పాడవటంతో 20 మందికిపైగా పిల్లలు మరణించారు. ఈ సంఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.

# తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్

-మొదటిపేజీ తరువాయి

సూచించింది కూడా. అయితే.. 42 శాతం బీసీ రిజర్వేషన్లను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ స్పెషల్ లీవ్ పిటిషన్ను.. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఇవాళ పరిశీలించింది. ఇరువైపులా వాదనలు విన్న తర్వాత.. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలంది. కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. హైకోర్టులో విచారణ యధాతథంగా కొనసాగుతుందని.. అక్కడే తేల్చుకుని రావాలని పిటిషనర్ తరపు లాయర్‌కు స్పష్టం చేసింది.

**వాదనలు ఇలా..**

తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. తెలంగాణ బీసీ బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపాయి. శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించాం. డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది దేశంలో ఎక్కడా లేనివిధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాం. గవర్నర్ బిల్లు పెండింగ్లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును పెండింగ్ లో పెట్టారు. బిల్లును ఛాలెంజ్ చేయకుండా బిల్లు ద్వారా విడుదల చేసిన జీవోను సవాల్ చేశారు. రిజర్వేషన్లను పెంచుకునే సౌలభ్యం ఇందిరా సహాన్ని జడ్జిమెంట్ లో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు విధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది




**తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ ను కొట్టేసిన సుప్రీంకోర్టు**

డెడికేటెడ్ కమిషన్ ద్వారా సర్వే జరిపి ఎంపరికల్ డేటా సేకరించింది. కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించాం. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెంచాము. ఇంటింటికి తిరిగి సామాజిక ఆర్థిక కుల సర్వే నిర్వహించాం. సమగ్రంగా , సాంకేతికంగా సర్వే జరిపాం. అన్ని వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరిపాం. ఇండియాలో ఎక్కడ లేని విధంగా ఈ సర్వే నిర్వహించాం. దీనిపైన స్టే ఎలా విధిస్తారు ?. హైకోర్టు మధ్యంతర తీర్పులో ఎలాంటి సహేతుక కారణాలు లేవు. వెంపరికల్ డేటా ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గౌలి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది

బెంచ్ జోక్యం చేసుకుని.. ఎస్టీ ప్రాంతాలలోనే రిజర్వేషన్ల పెంపుకు మినహాయింపులు ఉన్నాయి కదా ? అని ప్రశ్నించింది.

ప్రతివాది మాధవరెడ్డి తరపు లాయర్ వాదనలు వినిపిస్తూ.. రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసింది. షెడ్యూల్డ్ ఏరియా ,గిరిజన ప్రాంతాలలో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుమతి ఉంది. జనరల్ ఏరియాలలో రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచడానికి వీలులేదు. తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెల్లడించింది. మహారాష్ట్ర ,మధ్యప్రదేశ్ లో కూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పెంపును తిరస్కరించింది. 50 శాతానికి మించకుండా ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు సూచించింది. ట్రిపుల్ టెస్ట్ లో కూడా 50 శాతానికి మించి రిజర్వేషన్ ఉండదు అని అన్నారు.

# మీడియా ముందుకు వెళ్లకండి.. కూర్చుని మాట్లాడుకుందాం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారనే సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడకి చేరుకున్నారు. అయితే, కొండా సురేఖ కుమార్తె సుష్మిత పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా సుష్మిత ఆగ్రహం వ్యక్తం చేశారు. తమపై బురదజల్లేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇవన్నీ చేయిస్తున్నారని ఆరోపించారు. తన తల్లిదండ్రులనే లక్ష్యంగా చేసుకుని కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖతో నటరాజన్ మాట్లాడినట్లు సమాచారం.

మంత్రి కొండా సురేఖ వ్యవహారం తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీలో తీవ్ర కలకలం రేపింది. తన మాజీ ఓఎస్డీ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరు పట్ల మంత్రి సురేఖ కోపంగా ఉన్నట్టు కనబడుతోంది. మరోవైపు ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా వ్యవహరించిన సురేఖ ఓఎస్డీపై చట్టపరమైన చర్యలకు సర్కారు యత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని తన ఇంటికి వచ్చిన పోలీసులను సురేఖ కుమార్తె సుస్మిత అడ్డుకోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. తమను టార్గెట్ చేశారని, రాష్ట్రంలో రెడ్ల రాజ్యం నడుస్తోందంటూ సుస్మిత మీడియా ముందు ఫైర్ అయ్యారు.

మరోవైపు ఈ వ్యవహారం గురించి తనకేమీ తెలియదని మంత్రి సురేఖ భర్త కొండా మురళి హన్మకొండలో చెప్పారు. తమ పార్టీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ను కలిసి వివాదం పరిష్కారానికి ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు. అదే సమయంలో తన కూతురును ఆయన వెనకేసుకొచ్చారు. కాగా, ఈ వివాదంపై మీనాక్షి నటరాజన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి. అటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా సురేఖ వ్యవహరించిన తీరు పట్ల సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. దేవాదాయ శాఖను ఆమె నుంచి తీసేసుకోవాలన్న యోచనలో ఉన్నట్టు సమాచారం.



**అసలేం జరిగింది?**

తన నియోజకవర్గం హుజూర్‌నగర్‌లోని డెక్కన్ సిమెంట్స్‌లోని పనిచేస్తున్న ఓ వ్యక్తిని డబ్బుల కోసం కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ బెదిరించినట్టు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో అతడిని విధుల నుంచి ప్రభుత్వం తప్పించింది. సుమంత్‌ను అదుపులోకి తీసుకుని విచారించాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అతడు సురేఖ ఇంట్లో ఉన్నాడన్న సమాచారంతో బుధవారం రాత్రి అక్కడికి వెళ్లారు. జూబ్లీహిల్స్ గాయత్రిహిల్స్‌లోని తమ ఇంటికి మఫ్టీలో వచ్చిన పోలీసులను సురేఖ కూతురు సుస్మిత అడ్డుకున్నారు. మంత్రి ఇంటికి పోలీసులు ఎలా వస్తారంటూ ప్రశ్నించారు. ఈలోపు ఇంట్లో ఉన్న సురేఖ, సుమంత్ బయటికి వచ్చి కారులో అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**మా ప్రమేయం లేదు**

ఈ నేపథ్యంలో మేడారం జాతర పనులను రోడ్లు భవనాలకు అప్పగిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖ వివాదంపై స్పందించేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిరాకరించారు. డెక్కన్ సిమెంట్ వివాదంలో తన ప్రమేయం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇదే వ్యవహారంలో తనపై కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలను ఖైరతాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ రోహిన్ రెడ్డి తోసిపుచ్చారు. డెక్కన్ సిమెంట్ వివాదంలో తన ప్రమేయం లేదని అన్నారు.

**తెలంగాణ కేబినెట్ భేటీ**

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు జరగనుంది. బీసీ రిజర్వేషన్ల పెంపు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, ట్రో ఫేజ్-2 టెండర్లపై మంత్రి మండలిలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని సమాచారం. కొండా సురేఖ వివాదం నేపథ్యంలో కేబినెట్ భేటీపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా, సురేఖకి మీనాక్షి నటరాజన్ ఫోన్ చేసి క్యాబినెట్ మీటింగ్‌కు హాజరు కావాలని కోరినట్టు తెలుస్తోంది.

**పొంగులేటిపై ఫిర్యాదు!**

అంతకుముందు మేడారం పనుల టెండర్ల విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేసినట్టు వార్తలు వచ్చాయి. తన శాఖకు సంబంధించిన రూ. 71 కోట్ల విలువైన పనులను తనవాళ్లకు ఇప్పించుకునేందుకు పొంగులేటి ప్రయత్నిస్తున్నారని సురేఖ ఆరోపించినట్టు తెలుస్తోంది. అప్పటి నుంచి పొంగులేటితో ప్రభుత్వ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు.

**మహేష్ గౌడ్ క్లారిటీ**

మంత్రి కొండా సురేఖ వివాదంపై పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ స్పందించారు. ఈ వ్యవహారాన్ని తాను మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. ఎక్కడో కమ్యూనికేషన్ లోపం కనిపిస్తుందని, తొందరలో క్లారిటీ వస్తుందని మీడియా ప్రతినిధులతో చెప్పారు.

# ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ ఎగ్జామ్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈసారి కాస్త ముందుగానే ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే ఏపీలో ఇంటర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి ప్రారంభంకానున్నట్లు ప్రకటన వెలువడింది. ఇందుక సంబంధించిన టైం టేబుల్ కూడా అక్కడి ఇంటర్ బోర్డు తాజాగా విడుదల చేసింది. ఇక ఇదే పంథాలో తెలంగాణ ఇంటరో బోర్డు కూడా అడుగులు వేస్తుంది. తెలంగాణలో కూడా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు నుంచే ప్రారంభించనున్నట్లు తాజాగా ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం కోసం నివేదికను పంపింది.ప్రభుత్వం ఆమోదం తెలియజేస్తే 2026 ఫిబ్రవరి 23 లేదా 25 నుంచి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు మొదలవనున్నాయి. ఈ మేరకు రెండు రకాల టైం టేబుళ్లను సర్కారుకు పంపారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సీఎం రేవంత్‌రెడ్డి కొనసాగుతున్నందున ఆయన ఆమోదం తర్వాతనే ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించనున్నారు. మరోవైపు పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి ప్రారంభమై.. మార్చి 24వ తేదీతో ముగియనున్నాయి. సరిగ్గా ఇదే తేదీల్లో తెలంగాణలోనూ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. లేదంటే ఒక రోజు అటుఇటుగా మొదలవుతాయి. అయితే ఏపీ కంటే



ముందుగానే ఇంటర్ పబ్లిక్ పరీక్షలు తెలంగాణలో పూర్తయ్యే అవకాశం ఉంది.గతంలో అంటే కరోనాకు ముందు ఫిబ్రవరి నెలాఖరులోనే పరీక్షలు మొదలయ్యేవి. కరోనా మహమ్మారి ప్రభావంతో ఇది కాస్తా మార్చికి మారింది. అప్పటి నుంచి మార్చిలోనే ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. అయితే ఫిబ్రవరిలోనే ఇంటర్ పరీక్షలు జరిగితే జేఈఈ మెయిన్, ఈఏపీసెట్, నీట్‌కు సన్నద్ధమయ్యే వారికి కాస్త వెసులుబాటు లభిస్తుంది. గత ఏడాది మార్చి 5న ఇంటర్ పరీక్షలు మొదలయ్యాయి. మరోవైపు జేఈఈ మెయిన్ రెండో సెషన్ పరీక్షలు ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమయ్యాయి. దాంతో ఇంటర్ పరీక్షలు రాసిన వారికి కేవలం 12 రోజులు మాత్రమే సన్నద్ధతకు లభించాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. గతేడాది రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలకు దాదాపు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలోనే పరీక్షలు మొదలైతే విద్యార్థులకు ఇతర నీట్, జేఈఈ వంటి పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం లభిస్తుంది.ఇదిలా ఉంటే మరోవైపు ఇంటర్ పరీక్షల ఫీజు పెంచాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపింది. ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.520, ప్రాక్టికల్స్ ఉండే పరీక్షలకు ఎంపీసీ, బైపీసీ, జువాలజీ గ్రూపులతోపాటు ఒకేషనల్ కోర్సులకు మొత్తం రూ.750 వరకు పరీక్ష ఫీజు కింద చెల్లిస్తున్నారు. ఇంటర్ బోర్డు ప్రతిపాదనలను రేవంత్ సర్కార్ ఆమోదిస్తే ప్రాక్టికల్స్ లేని కోర్సులకు రూ.600, ప్రాక్టికల్స్ ఉన్న పరీక్షలకు రూ.875 వరకు ఫీజు పెరిగే అవకాశం ఉంది.

## డిసెంబరు 1 నుంచి 9వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలు

-మొదటిపేజీ తరువాయి

ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**కొత్త వ్యవసాయ కళాశాలలు**

అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్ వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు..**

డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మంత్రి మండలి నిర్ణయించింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

## 'బీసీ రిజర్వేషన్లలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదు'

-మొదటిపేజీ తరువాయి

మద్దతు ఇస్తున్నాం. బంద్ విజయవంతం కావాలి. బీసీ బంద్‌తో కనువిప్పు కలగాలి. అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాలడ్డు పడుతున్నారు. రాహుల్ గాంధీ ఎవరి వాటా వారికి నినాదం.. ఉద్యమంగా మారింది. రాహుల్ గాంధీ నినాదం గొప్ప వరం బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయ పరంగా పోరాడుదాం. రాజకీయాలు ఎన్నికల వరకే. రిజర్వేషన్ల విషయంలో అందరం ఏకం కావాల్సిన అవశ్యకత ఉంది. రిజర్వేషన్ల 9 వ షెడ్యూల్ చేర్చే విషయంలో ప్రధాని మోదీని అడిగేందుకు బీజేపీ నేతలు ఎందుకు జంకుతున్నారు. బీజేపీ బిఆర్ఎస్‌లో పాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని విధాలుగా పోరాడుతాం. సిఎం రేవంత్,నాకు ఉన్న సఖ్యత దేశంలో ఎక్కడా లేదు. రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ ఎనలేని కృషి చేస్తున్నారు' అని స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఫోటో లేకుండా కవిత యాత్ర


**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి బహిష్కృత నేత కల్వకుంట్ల కవిత తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. నేరుగా ప్రజల వద్దే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. త్వరలోనే ఆమె జాగృతి జనం బాట పేరుతో రాజకీయ యాత్ర మొదలు పెట్టబోతున్నారు. ఈ నేపథ్యంలోనే తన రాజకీయ ప్రయాణాన్ని.. తన లక్ష్యాలను కవిత మరోసారి వివరించారు. ఈసారి కూడా తనదైన శైలిలో ఆరోపణలు, విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అగ్ర నాయకులు కేటీఆర్, హరీష్ రావు రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం చేస్తున్నారు. మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని ఓటర్లను కోరుతున్నారు. గులాబీ పార్టీ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తుండగా.. కవిత కూడా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ప్రజల వద్దే తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు.జాగృతి జనం బాటకు సంబంధించి కవిత సంచలన విషయాలను వెల్లడించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకోవడానికి తాను ఈ యాత్ర చేపడుతున్నట్టు కవిత పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అనేది కుంటుపడిపోయిందని.. ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బంది పడుతున్నారని.. ప్రభుత్వ పెద్దలు మాత్రం రైజింగ్ తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్నారని కవిత ఆరోపించారు. కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ ఏ విధంగా నష్టపోతుందో చెప్పడానికి తాను ఈ యాత్ర చేస్తున్నట్టు కవిత పేర్కొన్నారు. రాజకీయంగా కూడా తన స్థానాన్ని తెలంగాణ ప్రజల గుండెల్లో సుస్థిరం చేసుకోవడానికి అడుగులు వేస్తున్నట్టు కవిత వెల్లడించారు. యాత్రకు సంబంధించి విధివిధానాలు మరికొద్ది రోజుల్లో వెల్లడిస్తానని కవిత పేర్కొన్నారు.యాత్ర చేస్తున్న నేపథ్యంలో కవిత కెసిఆర్ ఫోటోలు లేకుండానే ప్రజల ముందుకు వెళుతున్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని కొంతమంది విలేకరులు కవిత ఎదుట ప్రస్తావించారు. దానికి ఆమె తనదైన శైలిలో సమాధానం చెప్పింది." కెసిఆర్ లాంటి వ్యక్తి కడుపున పుట్టడం జన్మజన్మల అదృష్టం. ఎంతో పుణ్యం చేసుకుంటే తప్ప అటువంటి భాగ్యం కలగదు. నాకు అది దక్కింది. కాకపోతే ఇప్పుడు రాజకీయంగా దారులు వేరయ్యాయి. అలాంటప్పుడు కేసీఆర్ పేరు చెప్పడం అనేది నైతికంగా సరైనది కాదు. చెట్టు పేరు చెప్పుకొని పండ్లు అమ్ముకునే దుస్థితి నాకు లేదు. నేను వేరే దారి చూసుకుంటున్న. గతంలో జాగృతి సంస్థను ఏర్పాటు చేసినప్పుడు నేను కేసీఆర్ ఫోటో పెట్టలేదు. జయశంకర్ సార్ ఫోటో మాత్రమే వాడుకున్నాం. రాజకీయంగా ఆలోచనలు వేరే విధంగా ఉన్నప్పుడు కెసిఆర్ ను స్మరించడం సరైన విధానం కాదని" కవిత క్లారిటీ ఇచ్చారు.ఇటీవల కవిత జాగృతి ఆధ్వర్యంలో లీడర్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత జాగృతి సంస్థను బలోపేతం చేయడానికి కృషి చేశారు. జిల్లాలలో పలు కమిటీలను ఏర్పాటు చేశారు. వారి నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఇప్పుడిక జిల్లాల బాటను మొదలుపెట్టారు కవిత. ఈ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో తనకంటూ బలమైన రాజకీయ పునాదులు వేసుకునేందుకు ఆమె అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే తన యాత్రకు సంబంధించి శ్రేణులకు కవిత దిశా నిర్దేశం చేశారు. అడుగులుగా ఆరోపణలు చేయకుండా సెటిల్డ్ గా మాట్లాడుతున్నారు కవిత. అందువల్లే మీడియా కూడా ఆమె వార్తలకు విపరీతమైన ప్రయారిటీ ఇస్తోంది

## చిచ్చు పెడుతున్నాడని.. పొగ బెట్టారు

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. నిన్న మేడారం అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్వహించిన సమీక్ష సమావేశానికి సురేఖ హాజరు కాలేదు. అంతకుముందు అభివృద్ధి పనులకు సంబంధించి తను చెప్పిన వారికి కేటాయింపు జరగడంలేదని సురేఖ అంతర్గతంగా వ్యాఖ్యానించినట్టు మీడియాలో వార్తలు ప్రసారమయ్యాయి. దీనికి తోడు కొండా దంపతులు ఈ వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగ ప్రవేశం చేశారని.. కొండా దంపతులతో సీరియస్ గా మాట్లాడారని ప్రచారం కూడా జరిగింది. గులాబీ పార్టీకి చెందిన మీడియా ఈ వార్తలకు విరితమైన ప్రయారిటీ ఇచ్చింది. ఇవన్నీ నిజం కాదని.. ఊహాగానాలు మాత్రమేనని కొండా క్యాంప్ పేర్కొంది.ఇదంతా జరుగుతుండగానే కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సురేఖ ప్రైవేట్ ఓ ఎస్ డి సుమంత్ ను ఆ పదవి నుంచి తొలగించింది. సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ, అటవీ శాఖలో డిప్యూటేషన్లు, బదిలీలు మొత్తం సుమంత్ చెప్పినట్టే జరుగుతున్నాయని తెలుస్తోంది. దీనికి సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు వినిపించాయి. సుమంత్ ఏకంగా ఐఏఎస్ స్థాయి వ్యక్తులకు ఆర్డర్లు వేసేంతగా ఎదిగారని ఆరోపణలు వినిపించాయి. పాలనాపరమైన వ్యవహారాలలో సుమంత్ కలగచేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంటలిజెన్స్ ద్వారా నివేదిక తెప్పించుకొని సుమంత్ ను పక్కన పెట్టారు.సుమంత్ ను పీసీబీ టెర్మినేట్ చేసేది. దేవాదాయ, అటవీ శాఖలలో తన స్థానాన్ని ఆయన దుర్వినియోగం చేసినట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మేడారం అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న పనుల విషయంలో సురేఖ, శ్రీనివాస రెడ్డికి మధ్య విభేదాలు ఏర్పడేందుకు కారణం అతడేనని తేలింది. సరిగ్గా 2023లో డిసెంబర్ నెలలో సుమంత్ ఓ ఎస్ డి గా నియమితులయ్యారు. ఆయన కాంట్రాక్ట్ ను 2025 వరకు పొడగించారు. తనకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు.. తెర వెనుక ఇతర వ్యవహారాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతనిపై వేటువేసింది.సుమంత్ ను తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అటవీ శాఖలో సుమంత్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో.. ఆ శాఖలో పనిచేస్తున్న ఉన్నత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. చివరికి ఆ శాఖలో పనిచేస్తున్న పెద్ద పెద్ద స్థాయి అధికారులకు కూడా సుమంత్ ఆదేశాలు ఇచ్చేంతగా ఎదిగిన నేపథ్యంలో.. వారంతా కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.

# వైద్యశాస్త్రంలో అద్భుతం అనస్థీషియా ఆవిష్కరణ

ప్రపంచ అనస్థీషియా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 16న నిర్వహించ బడుతుంది. తొలిసారిగా అనస్థీషియా (మత్తుమందు) ఇచ్చి శస్త్రచికిత్స చేసిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ అనస్థీషి యాలజిస్టుల సంఘం ద్వారా ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం అక్టోబర్16 న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ సొసైటీస్ ఆఫ్ అనస్థీషియాలజిస్టుల ద్వారా ప్రతి సంవత్సరం ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని జరుపుకునే క్రమంలో 150 కంటే ఎక్కువ దేశాల నుండి అనస్థీషియా లజిస్టులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 134 కంటే ఎక్కువ సంఘాలు పాల్గొంటాయి. పూర్వకాలంలో శస్త్ర చికిత్స అనంతరం పుట్టే నొప్పిని తగ్గించేదిగా ఆల్కహాల్ (మదిర) ను గుర్తించి శస్త్ర చికిత్స చేయించుకునే రోగికి ...6వ శతాబ్దానికి చెందిన ఆయుర్వేదానికి చెందిన శస్త్ర చికిత్సకుడు, అపర ధన్వంతరి సుశ్రుతుడు సురాపానం చేయించే వాడు. భరించలేని చాలా నొప్పికి ఉప శమనంగా వైద్యులు, నర్సులు కాకుండా ఇతర మనుషులు గట్టిగా పట్టుకుంటే శస్త్ర చికిత్స చేసేవారు. అమెరికాలోని మసెచ్యూసెట్ ఆసుపత్రిలో 1846 అక్టోబర్ 16వ తేదీన విలియమ్స్ థామస్ గ్రీన్ మార్టన్ అనే వైద్యుడు గిల్బర్ట్ అబోట్ అనే రోగిపై ఈథర్ వాయువును ప్రయోగించారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో మసాచుసెట్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో 1846 అక్టోబర్ 16న గిల్బర్ట్ అంబార్టు గొంతుకు శస్త్రచికిత్స చేసేందుకు... విలియమ్స్ థామస్ గ్రీన్ మార్టన్ అనే వైద్యుడు ప్రముఖ దంత వైద్యుడు జాన్‌కొలిన్స్‌తో కలిసి ఈథర్ మత్తు మందు ఇవ్వగా, హార్వర్డ్ మెడికల్ స్కూల్ మొదటి డీన్ అయిన జాన్ కాలిన్స్ వారెన్, అబాట్ మెడలోని కణితి భాగాన్ని నొప్పిలేకుండా తొలగించగా, అలా దిగ్విజయంగా ఆపరేషన్ చేశారు. ఈథర్. సల్ఫ్యూరిక్ యాసిడ్, ఆల్కహాల్ మిశ్రమాన్ని సంశ్లేషణను ఇందుకు ఉపయోగించారు. 1860ల నాటికి మత్తు మందు విస్తృతంగా వాడకంలోకి వచ్చింది. 1860ల్లో యాంటీ సెప్టిక్ పద్ధతుల కనిపెట్టిన తర్వాత ఆపరేషన్లు మరింత సులువుగా మారాయి. ఈ పరిణామం వైద్యశాస్త్రంలో అద్భుతం ఆవిష్కరించడమే గాకుండా మత్తు వైద్య విభాగంలో విప్లవాత్మ కమైన మార్పులకు నాంది పలికింది. ఇది వైద్య చరిత్రలోని అత్యంత ముఖ్యమైన సంఘటనలలో ఒకటిగా నిలిచి పోయింది. ఆ విజయాన్ని పురస్కరించుకుని అప్పటి నుంచి ఏటా అదే రోజున ప్రపంచ అనస్తీషియా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. సాధారణ మత్తు (అనస్థీషియా) ను నియంత్రితంగా స్పృహను కోల్పోయేలా చెయ్యడానికి ఉపయోగిస్తారు, దీనిని శస్త్రచికిత్సలు నిర్వహించవలసిన అవసరం ఉన్నపుడు ఉపయోగిస్తారు. అనస్థీషియా వైద్య ప్రయోజనాల కోసం ఇవ్వబడేది, ఇది



తాత్కాలికంగా స్పర్శను అలాగే స్పృహను కోల్పోయేలా చేస్తుంది. ఆపరేషన్ సమయంలో అనస్థీషియా ఉపయోగించడం వల్ల రోగి నిద్రాణ స్థితిలో ఉంటాడు. నరాల ద్వారా సంకేతాలు బదిలీకావడాన్ని అనస్తీటిక్స్ నిరోధిస్తాయి, తద్వారా మెదడు నొప్పిని గుర్తించే అనుభూతిని నిరోధిస్తాయి. ఆపరేషన్ సమయం, శరీర భాగం, వైద్య పరిస్థితి, రోగి వయస్సు తదితరాలను బట్టి మత్తు ఇచ్చే విధానాన్ని ఎంపిక చేసుకుంటారు. సాధారణ అనస్థీషియాలో... రోగులు అపస్మారక స్థితిలో ఉంటారు, ఏమీ అనుభూతి చెందరు. స్థానిక అనస్థీషి యాలో... రోగి శస్త్రచికిత్స సమయంలో మెలకువగా ఉంటాడు, నిర్ణీత ప్రాంతాన్ని తిమ్మిరి చేయడానికి మందులు ఇంజెక్ట్ చేయ బడతాయి. ప్రాంతీయ అనస్థీషియాలో... రోగులు మేల్కొని ఉంటారు. శరీర భాగాలు తిమ్మిరిగా ఉంటాయి. మానిటర్డ్ అనస్థీషియా కేర్ అనేది స్థానిక అనస్థీషియాతో పాటు మత్తు, అనల్జీసియాతో పాటుగా డయాగ్నస్టిక్ లేదా థెరప్యూటిక్ విధానాల కోసం సురక్షితమైన విధానంగా మత్తు, రోగి యొక్క ఆందోళనను తగ్గించే చర్యలు, సమర్థవంత మైన నొప్పి నియంత్రణకు ఉపకరిస్తుంది. బాయల్స్ అనే అనస్థీషియా మిషన్ కనిపెట్ట బడ్డాక, ఈ మిషన్ అనస్థీషియా విభాగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వచ్చింది. దీని ద్వారా ఏకకాలంలో ఒకటి కంటే ఎక్కువ అనస్థీషియా వాయువులను నిర్ధిష్టమైన ప్రమాణంలో రోగి శరీరంలోకి పంపించడానికి అవకాశం ఉంటుంది. మత్తుమందు డాక్టర్లు ఉపయోగించే అనేక పరికరాలు రోగి పల్స్, బీపీ, ఆక్సిజన్ స్థాయిలు, కార్బన్‌డైయాక్సైడ్లలను నిరంతరం పర్యవేక్షించడానికి సాయం చేస్తున్నాయి. రోగులకు ఆపరేషన్లు నిర్వహించడంలో అనస్థీషియా వైద్యులే కీలక పాత్ర పోషిస్తారు. చిన్న శస్త్ర చికిత్సలు మొదలు కొని అతి క్లిష్టమైన మెదడు, గుండె, ఊపిరి తిత్తులు, కాలేయం, మూత్ర పిండాలు, అవయవాల మార్పిడి, కీళ్ల మార్పిడిని సునాయసంగా చేస్తున్నారు. అంటే ఐసీయూ, ప్రకృతి వైపరీత్యాలు, దీర్ఘకాలిక నొప్పుల నివారణలోనూ అనస్థీషియా వైద్యులు కీలక పాత్ర పోషిస్తున్నారు. రోగులకు శస్త్ర చికిత్సకు ముందు సంరక్షణకు అనస్థీటిస్టులు బాధ్యత వహిస్తారు. ఆపరేషన్ థియేటర్లలో రోగికి మత్తు ఇవ్వడమే గాక అత్యవసర విభాగాల్లో వెంటిలేటర్ ద్వారా కృత్రిమ శ్వాస అందించడం, ఆఖరి క్షణాల్లో రోగులకు శ్వాస, రక్త ప్రసరణ పునరుద్ధరించడం లో మత్తు వైద్యసేవలు ప్రధాన భూమిక పోషించడం ద్వారా క్రిటికల్ కేర్ విభాగంలో కీలకంగా మారింది. ప్రమాదాలు సంభవిం చి నప్పుడు ట్రామాకేర్ లోనూ, ప్రకృతి విలయాల్లోనూ, మాస్ క్యాజువాలిటిల్లో ముఖ్య భూమిక పోషించడం ద్వారా వైద్యరంగంలో అనస్థీషియా వైద్యులు కీలకంగా మారారు.

# పోషకాహార లోపంతోనే అనారోగ్యం

ఈరోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని యొక్క విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృధా చేస్తారు. దీనికి సంబందించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈరోజున ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ ఆహార దినోత్సవం జరుపు కుంటారు. 1945 అక్టోబర్ 16న ఐరాస ఆహార మరియు వ్యవసాయక సంస్థ స్థాపించ బడింది. అయితే ఈ కార్యక్రమాన్ని మొదటిసారి 1981లో జరుపు కున్నారు. ఈ ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని మనం చెయ్యాల్సిందల్లా ఒక్కటే ఆహారాన్ని వృధా చేయరాదు. ప్రజల్లో ఈ విషయంలో చైతన్యం నింపాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి 1945 అక్టోబర్ 16న 'ఆహార, వ్యవసాయ సంస్థ' ను ప్రారంభించారు. ఈ సంస్థను ఆంగ్లంలో %ఫీూూ% అంటారు. అంటే ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్. ఈ సంస్థ గౌరవార్థం ఈ సంస్థ ఏర్పడిన అక్టోబరు 16 తేదిని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు. అప్పటి నుంచి ఇదే రోజున ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రతి ఏటా 150 కంటే ఎక్కువ దేశాలలో ఆహార దినం పాటిస్తున్నారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే... అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకుంటే... ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగు తామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురు కుంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఈ రోజు ప్రపంచ ఆహార దినోత్సవం. ఈ సందర్భంగా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఈ ఆహార దినోత్సవం సందర్భంగా ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పు ధాన్యాలతో పాటు



గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదం పప్పు, వాల్ నట్స్ వంటిని ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న పంటలు 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గ చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, లక్షల, కోట్ల పంచ వర్ష ప్రణాళికలు ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనీర్లు కావటానికి ఉపయోగపడ్డాయి తప్ప, సగటు మనిషి ఆకలి తీర్చటంలో విఫలమయ్యాయి. దేశ స్థూల జాతీయాదాయం చూపి చంకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతో పాటు, జాతులకు ఆహార భద్రత కల్పించటంలో విఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడి ఆహార భద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహా వృక్షాలై పాలకుల ప్రజాస్వామ్య వ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవటంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకు పోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు,జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.

## రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేయాలి..

**114వ ఫౌండేషన్ కోర్సు ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ ఫోకర్స్ వీడ్కోలు కార్యక్రమం..**
**ఐసిఏఆర్ డైరెక్టర్ జనరల్ డేర్ కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్**




**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** రైతుల సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేయాలని ఐసిఏఆర్ డైరెక్టర్ జనరల్ డేర్ కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్ వ్యవసాయ పరిశోధన సేవను ఉద్దేశించి ప్రసంగించారు.గురువారం నార్మ్ లో జరిగిన 114వ ఫౌండేషన్ కోర్స్ ఫర్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సర్వీస్ ఫోకర్స్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆలోచనను వాస్తవంలోకి అనువదించడం పరిమిత వనరులతో పనిచేయడం కెరీర్ పురోగతికి ఈ సమయానికున్న అవసరం అని అన్నారు.ఫోకర్స్ ప్రొబేషనర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ... మార్పును స్వీకరించేటప్పుడు పరిశోధనకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా ముఖ్యమని తెలిపారు.రైతులు ఎదుర్కొనే సమస్యలను శాస్త్రవేత్తల ద్వారా అవసరమైన సమాచారం తెలుసుకోవాలన్నారు.మానవత్వం,జనాభా కోసం దేశానికి సేవ చేయడానికి నిబద్ధత అవసరమని చెప్పారు. శాస్త్రవేత్తలు వారి బలహీనతలను తెలుసుకోవాలని, సవాళ్లను అవకాశాలుగా మార్చుకుంటూ వ్యక్తిగతంగా ఎదగడానికి వాటిపై పనిచేయాలని ఆయన సూచించారు.వినూత్న పరిశోధనల ద్వారా భారత వ్యవసాయంలో మార్గదర్శకులుగా ఉండాలని ప్రొబేషనర్లకు సూచించారు.ఏఆర్ ఎస్ యొక్క41 విభాగాలు దేశంలోని 21 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 105 మంది సైంటిస్ట్ ప్రొబేషనర్లు 3 నెలల వ్యవధిలో ఫౌండేషన్ శిక్షణ పొందారు.ఈ బ్యాచ్‌లో ఉత్తమ శిక్షణార్థులుగా డాక్టర్ స్మృతి రంజన్ పధన్, డాక్టర్ రంజిత ఎంఆర్‌లను డాక్టర్ జాట్ సత్కరించారు.ఈ సందర్భంగా మూడు ప్రచురణలు, అంటే,"వ్యవసాయ పరిశోధన కోసం కాన్సెప్ట్ నోట్ గ్యాలరీ "బీ "వ్యవసాయంలో స్వదేశీ శాస్త్ర సంపద", "114వ ఫోకర్స్ యొక్క సావనీర్"లను విడుదల చేశారు.ముగింపు కార్యక్రమంలో నార్మ్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్, డాక్టర్ ఉమేష్ హుదేదమణి,డాక్టర్ ఆర్ వెంకటకుమార్,అకాడమీ అధ్యాపకులు,శాస్త్రవేత్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ లిటరసీ ప్రాజెక్ట్ సందర్శించిన నాలెడ్జ్ హబ్ మేనేజర్ రవిమణి

**వనపర్తి :** ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ బెంగళూరు వారి సహకారంతో వనపర్తి జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న ప్రోగ్రాంలో భాగంగా నాలెడ్జ్ ఆఫ్ మేనేజర్ రవిమణి రెండు రోజులు అంగన్వాడి సెంటర్స్, సైన్స్ కిట్స్ ,కంప్యూటర్ హబ్ ఐసిటి, చైల్డ్ క్లబ్, కెరియర్ గైడెన్స్, హెల్ప్ డిస్కవరీ వాటిని గురించి వనపర్తి, పెబ్బేర్ ,సూగుర్, ఆమడబాకుల సెంటర్స్ ని సందర్శించడం జరిగింది. దీనిలో భాగంగా మాడల్ అంగన్వాడీలో ప్రీస్కూల్ యాక్టివిటీ, ప్రికాస్ట్, లోకాస్ట్ మెటీరియల్ ఉపయోగిస్తూ పిల్లలకు యాక్టివిటీస్ నేర్పించడం, ఆటపాటలతో విద్య పనితీరును పరిశీలించడం జరిగింది. సైన్స్ కిట్టు లో విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు టీచర్స్ కి ఇచ్చిన ట్రైనింగ్ పిల్లలకు ఎంతవరకు అర్థవంతంగా చెబుతున్నారో సైన్స్ కిట్టుల యొక్క ఉపయోగాలు ఏ విధంగా ఉన్నాయో చూడడం జరిగింది. భాగంగా కంప్యూటర్ బేసిక్స్, కంప్యూటర్ ని ఉపయోగించి పుస్తకంలో ఉన్న సారాంశాన్ని కంప్యూటర్లో డ్రాయింగ్ రూపంలో సులభంగా అర్థమయ్యే విధంగా ఉపయోగించిన విధానాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్శనలో భాగంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి జిల్లా ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ ఐ ఎల్ పి ప్రోగ్రాం వలన వనపర్తి జిల్లాలో చాలావరకు పాఠశాలలు అంగన్వాడీలు ఉండే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ప్రోగ్రాం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మీనా థామస్, ఐ ఎల్ పి స్టాఫ్ శ్రీలక్ష్మి, అరుణ, జ్యోతి,కల్పన, రమాదేవి, రామకృష్ణ, మొగులయ్య, కరిష్మా, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మెటా ఫండ్ పేరుతో ఆన్‌లైన్ కాయిన్ మోసం

**కింగ్‌పిన్ అరెస్ట్**

**సుమారు రూ. 25 నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు?**

**కరీంనగర్ :** ఆన్‌లైన్‌లో మెటా ఫండ్ అనే నకిలీ కాయిన్ యాప్‌ను సృష్టించి, అధిక లాభాల ఆశ చూపి ప్రజల నుండి సుమారు రూ. 25 కోట్ల నుండి 30 కోట్ల వరకు పెట్టుబడులు వసూలు చేసి మోసం చేసిన కేసులో ప్రధాన నిందితుడు వరాల లోకేశ్వర్‌రావు మల్కాజ్‌గిరి, హైదరాబాద్ నివాసి ను కరీంనగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు.సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల తయారీలో నైపుణ్యం కలిగిన లోకేశ్వర్‌రావు, కరీంనగర్‌కు చెందిన తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్ లతో కలిసి ఈ మోసానికి ప్రణాళిక రచించారు.మోసం వివరాలు:లోకేశ్వర్‌రావు నకిలీ మెటా ఫండ్ ఆన్‌లైన్ యాప్‌ను, కాయిన్లను సృష్టించారు. రూ. 90,000 పెట్టుబడికి 1,000 కాయిన్లు ఇస్తామని, నెల రోజుల్లో మూడు రెట్లు లాభంతో అమ్ముకోవచ్చని ప్రజలను నమ్మించారు. బాధితులను నమ్మించడానికి రిసార్ట్‌లు, గోవా, విదేశీ ట్రిప్‌లకు తీసుకెళ్లి ప్రలోభాలకు గురిచేశారు. బాధితుల నుండి డబ్బును నగదు రూపంలో తీసుకుని, కేవలం ఆన్‌లైన్‌లో నకిలీ ఐడీలు, కాయిన్లను కేటాయించారు. డబ్బు విత్‌డ్రా చేయలేని విధంగా యాప్‌ను రూపొందించారు.చివరికి యాప్‌ను ఆన్‌లైన్ నుండి తొలగించి ప్రజలను మోసం చేశారు.దర్యాప్తు, అరెస్ట్‌లు:కరీంనగర్ రూరల్ మరియు కరీంనగర్-ఎఎ టౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక దర్యాప్తులో తులసి ప్రకాష్, బూర శ్రీధర్, దాసరి రాజు, దాసరి రమేష్, కట్ల సతీష్‌లను గతంలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. దర్యాప్తులో భాగంగా ప్రధాన నిందితుడు వరాలు: లోకేశ్వర్‌రావును బుధవారం ఎల్.యం.డి. అలుగునూరు వద్ద అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుండి బాధితుల డబ్బుతో కొనుగోలు చేసిన ఆస్తుల పత్రాలు, 30 తులాల బంగారం, మొబైల్ ఫోన్లు, ట్యాబ్‌లు, అలాగే ప్రధాన నిందితుడి వద్ద నుండి ఒక బి.ఎం.డబ్ల్యూ. కారు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని ఛేదించిన పోలీస్ సిబ్బందిని కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అభినందించారు.

## కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**


**జగిత్యాల :** కరీఫ్ వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆన్నారు.గురువారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో వానకాలం మరియు యాసంగి 2024-2025 సీఎంఆర్ చెల్లింపు, పై ప్రస్తుతం వానాకాలం 2025-26 వరిధాన్యం కొనుగోలు విషయంలో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లుతో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్,అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సీజన్ నందు 666500 ఎంటీఎస్ ల వరిధాన్యం కొనుగోలు కొరకు ప్రణాళిక సిద్ధం చేయడం

# బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా తెలంగాణ బంద్‌కు సిపిఐ పూర్తి మద్దతు




**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)** బీసీ సంఘాలు తలపెట్టిన ఈనెల18న జరగనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కు బెల్లంపల్లి పట్టణ భారత కమ్యూనిస్టు పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బెల్లంపల్లి పట్టణ సిపిఐ,బీసీ హక్కుల సాధన సమితి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ కార్యాలయం బాసెట్టి గంగారం విజ్ఞాన్ భవన్‌లో సిపిఐ,బీసీ హక్కుల సాధన సమితి సంయుక్త ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ...బీసీలకు 42శాతం రిజర్వేషన్ లభించకుండా రెడ్డి సామాజిక వర్గం బీజేపీ అడ్డుపడటం తగదు.వారు హైకోర్టులో వేసిన పిటిషన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలి.హైకోర్టు స్టే రద్దు చేయించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు జరగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 9 ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిందని,కానీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆమోదించకపోవడంతో ఎన్నికలు నిలిచిపోయాయని పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 9వ షెడ్యూల్ ప్రకారం చట్టం చేసి, బీసీలు కూడా ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించాలి. బీసీలను ఇంకెన్నాళ్లు వెనుకబెడతారు వారిని రాజకీయంగా ఎదిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి" అని ఆయన డిమాండ్ చేశారు.బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలను అనుసరిస్తూ,అగ్రవర్ణాలకే ప్రాధాన్యత ఇస్తోందని,బీసీలను విస్మరిస్తోందని ఆయన విమర్శించారు. ఈనెల18న జరగనున్న బంద్ విజయవంతం కావడానికి వ్యాపార వర్గాలు ఆర్టీసీ బస్సులు, బ్యాంకులు,ఆటో డ్రైవర్లు,సినిమా హాల్స్ సహకరించాలని సిపిఐ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్, జిల్లా సమితి సభ్యులు రత్నం రాజన్న,మేకల రాజేశం,పట్టణ కార్యవర్గ సభ్యులు బియ్యాల ఉపేందర్,బొంకురి రామచందర్ పులిపాక స్వామిదాస్ తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్ బస్తీ,నేతాజీనగర్ కాలనీలకు శాశ్వత భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారం

కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

**ఉప్పల్,అక్టోబర్16(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ ఇంద్రనగర్ పరిధిలోని శేఖర్ బస్తీలో గత ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సమస్య వలన ప్రతి వారం లేదా పది రోజులకు ఒకసారి డ్రైనేజీ పైపులు ఓవర్‌ఫ్లో కావడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల దీర్ఘకాలిక సమస్యను గుర్తించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు స్వయంగా ముందుకు వచ్చి సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. శేఖర్ బస్తీ,నేతాజీనగర్ కాలనీ వాసుల సమన్వయం, కార్పొరేటర్ కృషి,అధికారుల సహకారంతో భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని కార్పొరేటర్ తెలిపారు.సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కార్పొరేటర్ అధికారులకు శేఖర్ బస్తీ, నేతాజీనగర్ కాలనీవాసులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్,అలాగే స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి సభాపతి మధుసూదనచారి చారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బన్నాల ప్రవీణ్



**ఉప్పల్,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ తొలి సభాపతి,ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ గౌరవనీయులు మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చిల్కానగర్ డివిజన్లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన వారిని కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ సంఘాల బందుకు తెలుగుదేశం పార్టీ మద్దతు



**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)** బీసీ సంఘాల ఐక్యవేదిక జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఈ మేరకు బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ,దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మణిరామ్ సింగ్ మాట్లాడుతూ...తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం బడుగు,బలహీన వెనుకబడిన వర్గాల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ ఈ వర్గాల చైతన్యానికి కృషి చేస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి కలిగి ఉంటే స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి నిరూపించుకోవాలని,బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు క్షమించరని అన్నారు. అలాగే "బీసీలు దేశానికి వెన్నుముక లాంటి వారన్నారు.తెలుగుదేశం పార్టీ వారిని సామాజిక,ఆర్థిక,రాజకీయంగా బలోపేతం చేసింది. మొదటిసారిగా 33 శాతం రిజర్వేషన్ బీసీలకు కల్పించింది.తెలంగాణ రాష్ట్రంలో 42శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలి.ఈ పోరాటంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ బీసీలతోనే ఉంటుంది"అని మణిరామ్ సింగ్ తెలిపారు.ఈ సమావేశంలో పార్టీ,యూనియన్ నాయకులు ఎస్సీఎల్‌యూ ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ,ఉపాధ్యక్షులు గొల్లుమల్లయ్య,పట్టణ ఉపాధ్యక్షులు ఓ.జీవరత్నం పట్టణ ప్రధాన కార్యదర్శి చింత రమేష్,ఆర్.గంగాధర్ గౌడ్,ఎస్.ఎస్.పాండే, ఎస్.కె.అస్గర్ పాషా,ఎం.డి.హాసన్,గైని తిరుపతి,ఎం. రాజయ్య,భూపాల శంకర్,బొల్లు సత్యనారాయణ, మాదాసి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంద్ కు బీసీ ఐక్యవేదిక కార్వాన్ సంపూర్ణ మద్దత్తు.




**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో బీసీల 42శాతం రిజర్వేషన్ల కోసం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో బీసీ ఐక్యవేదిక కార్వాన్ అధ్యక్షులు కొల్లూరి అనిల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యవర్గ సభ్యులు సమావేశంలో సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ లో నిర్వహించిన సమావేశంలో బిసి ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు అడిగే మల్లికార్జున్,ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్ లు మాట్లాడుతూ...ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్ లో కార్వాన్ నియోజకవర్గంలోని వివిధ విద్యాసంస్థలు,అదే విధంగా వ్యాపారస్తులు బంద్ లో స్వచ్ఛందంగా పాల్గొని బీసీ బిల్లుకు మద్దతు తెలుపాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక ఉపాధ్యక్షులు పంబి శ్రీనివాస్,సోమాని వెంకటేష్,ఆకుల గోవర్ధన్ యశ్వంత్ చారి తదితరులు పాల్గొని ఈ నెల 18వ తేదీన నిర్వహించే బందుకు సహకరించాలని కోరడం జరిగింది.

## గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,అక్టోబర్16 (సూర్యరేఖ)** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తర గతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్నసీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖా స్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ విద్యార్థులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు,ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ నెల 17 వ తారీఖు సాయంత్రం 5 గంటలలోగా లక్షెట్టిపేట (బాలికల)గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు.కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్,ర్యాంకు ధ్రువీకరణ పత్రాలనకలు ప్రతులు జత పరచాలని సూచించారు.లక్షెట్టిపేట చెన్నూరు, మందమర్రి బెల్లంపల్లి (బాలికలు),బెల్లంపల్లి, కాసిపేట కోటపల్లి మంచిర్యాల,జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి,భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్సి6,ఎస్టి 2,బీసీ 3,జనరల్ 3,మైనారిటీ 2సీట్లు ఉన్నాయని,7వ తరగతిలో బీసి 5సీట్లు,8వ తరగతిలో ఎస్సి 4,ఎస్టి 1,బీసీ 10,జనరల్ 6, మైనారిటీ 5,9వ తరగతిలో ఎస్సి3,ఎస్టి4,బీసీ4, జనరల్ 5,మైనారిటీ 3సీట్లు ఉన్నాయని తెలిపారు. బాలుర గురుకులాలలో 5వ తరగతిలో ఎస్టి3, జనరల్ 3,మైనారిటీ 2సీట్లు,6వ తరగతిలో ఎస్సి9, ఎస్టి5,జనరల్ 1, మైనారిటీ 6సీట్లు,7వ తరగతిలో ఎస్సి5 సీట్లు,8వ తరగతిలో ఎస్సి 8, బీసీ8, జనరల్ 6, మైనారిటీ 8,9వ తరగతిలో ఎస్సి11,బీసీ4,ఓసీ7, మైనారిటీ 5సీట్లు ఉన్నాయని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యాల భాస్కర్ తండ్రి మరణం..



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్16 (సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్,కార్వాన్ పద్మశాలి యువజన సంఘం మాజీ అధ్యక్షులు ముత్యాల భాస్కర్ తండ్రి ముత్యాల రామచందర్16 అక్టోబర్ మధ్యాహ్నం 2 గంటలకు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నామని కార్వాన్ పద్మశాలి సంఘం అధ్యక్షులు ఉత్తరపల్లి కృష్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఉత్తరపల్లి కృష్ణ మాట్లాడుతూ...17వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కార్వాన్ శ్మశాన వాటికలో ఆయన దహన సంస్కారాలు జరుగుతాయని పద్మశాలి కుల బంధుమిత్రులకు అభిమానులకు తెలియజేస్తున్నామని అన్నారు.

# బెల్లంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం







**బెల్లంపల్లి,అక్టోబర్16(సూర్యరేఖ)** ఐసీడీఎస్ ప్రాజెక్టు బెల్లంపల్లి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం తాళ్లగురజాల రైతు వేదికలో ఘనంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఉపకలెక్టర్ మనోజ్,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి ఇవాంజెలినా,బాలఅభివృద్ధి అధికారి స్వరూపరాణి,పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త రజిత,జిల్లా ప్రాజెక్టు సహాయకురాలు శ్యామల,ఉమెన్ హబ్ జిల్లా సమన్వయకర్త సౌజన్య, పర్యవేక్షకులు అంగన్వాడీ ఉపాధ్యాయులు గర్భిణీ స్త్రీలు చిన్నారుల తల్లిదండ్రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉప కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత,అనుబంధ పోషకాహార ప్రాధాన్యం శిశు పోషణ విధానాలు తల్లిపాలు ప్రాముఖ్యత బాల్య విద్య ప్రాధాన్యం వంటి అంశాలపై వివరించారు.చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం ప్రతి కుటుంబం పోషకాహారం శుభ్రత, ఆరోగ్యపరమైన అలవాట్లపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,పోషకాహార ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లులు స్థానికులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సెవెన్ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖద్వారంకు భూమిపూజ





ఉప్పల్ కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,అక్టోబర్16(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ లోని సెవెన్ హిల్స్ కాలనీ కమాన్ (ముఖద్వారం) కు భూమి పూజ గురువారం జరిగింది.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన (భూమిపూజ)వైభవంగా జరిగింది. సెవెన్ హిల్స్ కాలనీ ముఖధ్వరం నిర్మాణానికి సహకరిస్తున్న కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులను కాలనీ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ కాలనీవెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ గుప్తా,మధుకర్ రెడ్డి,విజేందర్ రెడ్డి,సల్లా ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ వెంకటేష్ రామ్ రెడ్డి,లక్ష్మణచారి బాలేశ్వరయ్య రామయ్య సోమిరెడ్డి నారాయణ సత్తయ్య ఎల్లయ్య,మల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందాలి





మల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్


**ఉప్పల్,అక్టోబర్16(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందాలని కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కాప్రా సాయిగౌడ్ అన్నారు. గురువారం మల్లాపూర్ డివిజన్లోని పలు కాలనీలలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పథకాలు అందుతున్నాయాని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సాయిగౌడ్ మాట్లాడుతూ...ప్రభుత్వ పథకాలు ఇంటింటికి అందే విధంగా నాయకులు కృషి చేయాలని,అందుకు అవసరమైన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా తమవంతు కృషి చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అందని వారి వివరాలు తీసుకొని వారికి అందేలా కార్యక్రమాలు చేపడతామని వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీవాసులు,పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,అక్టోబర్16(సూర్యరేఖ)** నాచారం డివిజన్ పరిధిలోని విఎస్టికాలనీ, స్నేహపురి కాలనీలలో సుమారు రూ.20 లక్షలు కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతిశేఖర్ గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు సూచించారు.రోడ్డు క్యూరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని,రోజు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.కాలనీ ప్రజలకు ఇబ్బంది కలగకుండా రోడ్డు పనులు పూర్తయ్యాక తొలగించిన మట్టిని వెంటనే తరలించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.వినీత్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు సాయి చంద్రశేఖర్ సువర్ణ,సుగుణాకర్ రావు,వాసు, రోహిత్,బాబర్,సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ నూతన మండల అధ్యక్షుడిగా మావురం రామచంద్రం ఏకగ్రీవ ఎన్నిక..




**నిజాంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)**మండల కేంద్రంలో గురువారం బీసీ సంక్షేమ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారాం ఆధ్వర్యంలో నిజాంపేట బీసీ సంక్షేమ మండల నూతన అధ్యక్షుని మావురం రామచంద్రం,ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలానికి నూతన అధ్యక్షుడిగా ఎంపికైన మావురం రామచంద్రం,బీసీ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని బీసీల సంక్షేమం కోసం యుద్ధ ప్రాతిపదికన పనిచేయాలని కోరడం జరిగిందని రాష్ట్ర రాజకీయాలకు అనుగుణంగా చేపట్టబోయే కార్యక్రమాలకు అండగా ఉంటామని తెలిపారు.మేమెంతో మాకంతా అని నినాదంతో ముందుకెళ్లాలన్నారు.నూతన బీసీ మండల అధ్యక్షులు మావురం రామచంద్రం మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి బీసీ మండల అధ్యక్షుని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని బీసీ లందరినీ ఏకతాటికి తీసుకువచ్చి గ్రామం వారిగా కమిటీలను ఏర్పాటు చేసి బీసీలను చైతన్యపరిచి రాజకీయపరంగా ఎదిగేలా తనవంతు కృషి చేస్తామన్నారు. అలాగే బీసీ రిజర్వేషన్ కు మద్దతుగా ఈనెల 18న బందుకు మండలంలోని వ్యాపార వాణిజ్య విద్యా సంస్థలు మద్దతు తెలిపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు శ్రీశైలం యూత్ అధ్యక్షులు పోచమ్మలగణేష్,జిల్లా కోశాధికారి దామోదర్,మెదక్ కన్వీనర్ అధ్యక్షులు సిద్ధ రాములు,రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం..




**నిజాంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్,ల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ వైద్య శిబిరంలో టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ,బిపి,షుగర్ మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంజిరెడ్డి మాట్లాడుతూ... నందిగామలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ మోహన్ నాయక్ ధన్యవాదాలు తెలుపుతూ నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందిస్తున్నారని తెలిపారు.మనో ధైర్యాన్ని కల్పిస్తున్న ఆయనకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ప్రీతి,కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు ఆంజనేయులు జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఋషి కేష్ నాయకులు చందు ఆంజనేయులు లింగస్వామి మనోహర్ ప్రశాంత్ జ్యోతి రాజు నాయక్ భూషణం సిద్ధ రాములు అంజయ్య, ఏఎన్ఎం గౌరీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 17 అక్టోబర్ 2025


## కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు ప్రతీకార పాలనలా ఉంది...

ఠాకూర్ జీవన్ సింగ్.



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టుల కోసం కమిషన్ల కోసం కొట్టుకునే మంత్రులు రాష్ట్రాన్ని ఏం రక్షిస్తారని బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి నివాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఠాకూర్ జీవన్ సింగ్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ది ప్రజా పాలన కాదు ప్రతీకార పాలనలా ఉందని అన్నారు.సామాన్య ప్రజలకు ఒక న్యాయం మంత్రులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు.ఓ మంత్రి మనిషి గన్,తో బెదిరిస్తే కూడా ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేయలేదని నిందితులను ఎందుకు అదుపులోకి తీసుకోలేదని పోలీస్ బాస్,లను ప్రశ్నించారు.కేటీఆర్ ఏసీబీ ఆఫీసు నుండి తెలంగాణ భవన్ కు నడిచి వస్తే కేసు పెట్టారు.అలాంటిది మంత్రి మనిషి ఒక సిమెంట్ కంపెనీ యాజమాన్యంపై గన్,తో బెదిరిస్తే ఇప్పటి వరకు అతని మీద పోలీసులు కేసు నమోదు చేయలేదంటే,ఇది ప్రజా పాలన కాదు,ముమ్మాటికీ ప్రతీకార పాలనే అని ఠాకూర్ జీవన్ సింగ్ అన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ..



**నిజాంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** మండలపరిధిలోని నగరం,బచ్చురాజు పల్లి,జడ్చెరువు తండా,వెంకటాపూర్(కె)గ్రామాలలో గురువారం బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాకీ కార్డులను ఇంటింటికి తిరుగుతూ అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిందని కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు బీఆర్ఎస్ పార్టీ పక్షాన నిలదీస్తామన్నారు. గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీకి మంచి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పప్పుల కిష్టారెడ్డి వెంకటస్వామి మహేష్ సుభాష్ నాయక్ సురేష్ స్వామి రాంజీ సీతారాం అరుణ్ నాయక్ నరేందర్ నాయక్ ఉమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో మంచు కురిసే వేళలో..




**నిజాంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం ఉదయం తెల్లవారుజామునే మంచు కురుస్తుంది.ఈ మంచు దుప్పటిలా కురవడంతో రామాయంపేట నుండి సిద్దిపేటకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.మరికొందరు వాహనాదారులు లైట్లు డిప్పర్ వేసుకుని ముందుకు సాగారు.ఈ శీతాకాలం మొట్టమొదటిసారి మంచు ప్రభావం కురవడం ఇదే మొదటిసారి కావడం విశేషం..ఈ చలికాలం చలి తీవ్రత ఎక్కువ ఉంటుందని జాగ్రత్తలు చేపట్టాలని వైద్యులు సూచిస్తున్నారు.

## ప్రజల దాహార్తి తీర్చిన కాంగ్రెస్ నాయకుడు పంపరి లక్ష్మణ్.



**కామారెడ్డి,అక్టోబర్16 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 41వ వార్డులో మంచినీటి ఎద్దడి ఏర్పడడంతో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ 41వ వార్డు ఇంచార్జ్ లక్ష్మణ్ తన సొంత డబ్బులతో బోరు మోటర్ ఏర్పాటు చేసి కాలనీవాసుల తాగునీటి సమస్యను పరిష్కరించారు కాలనీవాసులకు మంచినీరు అందించడంతో కాలనీవాసులు పంపరి లక్ష్మణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు

# సకాలంలో సీపీఆర్ చేస్తే ప్రాణాలను కాపాడవచ్చు





జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.

**నారాయణపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** అకస్మాత్తుగా గుండె పోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను కాపాడవచ్చుని, ఈసీపీఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యాధికారులకు ఎంఎల్ హెచ్ పి లకు సిపిఆర్ పై వేర్వేరుగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ...సిపిఆర్ చేయడం, నేర్చుకోవడం వల్ల సగటు మనిషిప్రాణాలను ఆగిపోయిన గుండెల్లో రక్త ప్రసరణను మళ్లీ పెంపొందించడానికి అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరూ ఈ శిక్షణను ఉపయోగించు కోవాలని సూచించారు.సిపిఆర్ చేయడం నేర్చుకొని సగటు వ్యక్తి ప్రాణాన్ని కాపాడడానికి కృషి చేయాలని ఆరోగ్యశాఖలోని సిబ్బంది మాత్రమే కాకుండ సగటు మనిషి ఎవరైన దీన్ని నేర్చుకోవచ్చని చెప్పారు.ఈ శిక్షణ మొత్తాన్ని మహబూబ్ నగర్ నుండి వచ్చిన ఎంఐసియు డాక్టర్ రఘురెడ్డి సిపిఆర్ గురించి శిక్షణ ఇచ్చారు.ముఖ్యమైన అంశాలను వివరించారు. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాల యంలో వైద్యా ధికారులు పర్యవేక్షకులకు ఎమ్. ఎల్.హెచ్.పిలకు సిపిఆర్ పైన శిక్షణ ఇచ్చారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కే.జయచంద్రమోహన్ తో పాటు ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సత్యప్రకాష్ ఎన్ సీడి కోఆర్డినేటర్ విజయ్ కుమార్,అరవింద్ కుమార్ అశోక్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించేందుకే బాకీ కార్డు






బాకీ కార్డుతో ప్రజలను చైతన్య పరుస్తాం..
బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజారమేష్

**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి గడిచిన 22నెలల్లో ఒక్క హామీని నెరవేర్చలేదని,సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష నుంచి లక్షన్నర రూపాయల బాకీ పడిందని,కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజలను చైతన్య పరుస్తూ కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజల్లో ఎండగడతామని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజారమేష్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,మాజీ ప్రభుత్వ విప్, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని జయశంకర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందని,గత బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలే ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నాయని,కాంగ్రెస్ పాలనలో అబద్దాలతో రోజులు గడిపే ప్రభుత్వమని,ప్రజలకు ఇవ్వాల్సిన బాకీలను ఎప్పటి వరకు ఇస్తారో సీఎం రేవంత్ రెడ్డి గడువు చెప్పాలని ప్రశ్నించారు. మహిళలకు నెలకు 2500,వృద్ధులకు బీడీ కార్మికులకు 4000 పెన్షన్,దివ్యాంగులకు 6000 పెన్షన్,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం,విద్యార్థినిలకు స్కూటీ, కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రెండు లక్షల రుణమాఫీ కౌలు రైతుకు రైతు భరోసా,వరి పంటకు ఎకరాకు బోనస్,రైతు ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12000,నిరుద్యోగులకు ఉద్యోగాలతో పాటు నిరుద్యోగ భృతి,విద్యార్థులకు విద్యా భరోసా కార్డు,ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేలు ఇస్తామని,గత ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చి,భరోసా కార్డుతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు చేయలేదని,వారి మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టడానికి,ఏ వర్గానికి ఎంత బాకీ పడ్డారో ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఒక్కరికీ పంపిణీ చేస్తూ వివరించడం జరిగిందని తెలిపారు.అధికారపక్షంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు ఇచ్చిన బాధ్యతను నెరవేర్చడాన్నే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కర్తవ్యంగా పెట్టుకుందని,అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంతవరకు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు తీసుకువస్తూ సరికొత్త ఉద్యమాలకు శ్రీకారం చుట్టిందని స్పష్టం చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీలను గ్యారంటీలను ప్రకటించి మాయ మాటలు చెప్పి అమాయకపు జనాలను నమ్మించి మోసం చేసిందని,ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని ఉద్దేశ్యంతో ఆరు గ్యారంటీల అమలుపై నిలదీస్తూ బాకీ కార్డు ఉద్యమానికి బీఆర్ఎస్ పార్టీ పోరు బాట చేపట్టిందని తెలిపారు. ఇంటింటికి బాకీ కార్డులను తీసుకువెళ్లాలని బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్,పట్టణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్బాస్,కొంగల తిరుపతి రెడ్డి,బోరిగం వెంకటేశ్,బట్టు రాజ్ కుమార్ తోట సురేందర్,పల్లె నర్సింగ్ రవి సీపెల్లిసాగర్ టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు వార్డు అధ్యక్షులు,యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# న్యూభరత్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జాజుల నాగేశ్వర్ గౌడ్,ని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,అక్టోబర్16(సూర్యరేఖ)** ఉప్పల్ న్యూ భారత్ నగర్ కాలనీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన జాజుల నాగేశ్వర్ గౌడ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.బండారి లక్ష్మారెడ్డి నూతనంగా అధ్యక్షులు ఎన్నికైన జాజుల నాగేశ్వర్ గౌడ్,కు శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... నూతనంగా ఎన్నికైన న్యూభారత్ నగర్ కాలనీ అధ్యక్షునిగా మీకాలనీ కోసమై ఎలాంటి అభివృద్ధి పనులు ఉన్నా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని మీకాలనీలో డెవలప్మెంట్ కోసం ఏది ఉన్న నాదృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూభరత్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు అన్య బాలకృష్ణ వేముల దుర్గారెడ్డి,మెట్టు కనుకరెడ్డి,పూస మల్లేష్ కప్పారి ఎల్లేష్ కుమార్ గుండ్లపల్లి మల్లేష్ గౌడ్ వెంకటేష్ యాదవ్,విగ్రహాల శ్రీకాంత్ చారి దోమకొండ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరి బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి






**బీజేపీ రాష్ట్ర కార్య వర్గసభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి**

**నారాయణపేట,అక్టోబర్ 16 (సూర్యరేఖ)** ఆత్మకూర్ ప్రభుత్వ అతిథిగృహానికి 20 కుర్చీలను బీజేపీ రాష్ట్ర కార్య వర్గసభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి బహుకరించారు.బీజేపీ మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని రైతుల సమ స్యలపై మాట్లాడుతూ...గత యాసం గి సీజన్ లో రైతుల ద్వారా కొన్న వరి ధాన్యం పైన ప్రభుత్వం ప్రక టించిన రూ.500బోనస్ ను ఇంత వరకు ఎందుకు చెల్లించలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.కౌలు రైతులకు ఇస్తామన్న రూ.12వేలు ఎవ్వరికిచ్చారు,రూ2 లక్షల రుణమాఫీ ఏమైందని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బంగ్లా ప్రశ్నించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరు మీద హైకోర్టు ధర్మాసనం చేత మొట్టికాయలు తిన్న మీరు,బీసీ ఎమ్మెల్యేని ముఖ్యమంత్రిని ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని ఉద్దేశించి,మాట్లాడారు. అనంతరం అమరచిం త మండలం, నందిమళ్ళ గ్రామంలో ని కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలకుచెం దిన మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, మాజీ వార్డు మెంబెర్ నారాయణతో పాటు మరో 30 మంది నాయకులు, కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మహబునగర్ ఎంపీ.డీ కే అరుణమ్మ అడుగుజాడల్లో నడవాలని,బీజేపీ మండల అధ్యక్షురాలు మంగ, లావణ్య,జిల్లా ఉపాధ్యక్షుడు మేర్వ రాజుచొరవంతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీ జేపీ కండువా కప్పుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్లు అంజి ముదిరాజ్,కుర్వ హరీష్,ప్రధాన కార్యదర్సులు మల్లారెడ్డి ల్ ఎల్లన్న వినోద్ సురేష్ ఉపాధ్యక్షులు భీమేష్, రవి,రాము మాజీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, క్యామ భాస్కర్ తమ్మలి విజయ్ విజయ్ యాదవ్, మాజీ సర్పంచ్ మణివర్ధన్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులునరాల నారాయణ,మంగలి వెం కటేష రేచింతల శ్రీనివాస్, మనోహ ర్ గౌడ్,భీం రెడ్డి, మంగ,అంజి,ఆనంద్, క్యామ భరత్, అశోక్ నందా బీ జేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్య నిర్వాహక న్యాయాధికారి ఎదుట ఇద్దరి బైండోవర్



**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు నిందితులను గురువారం పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్ కార్య నిర్వాహక న్యాయాధికారి (తహసిల్దార్)పనకంటి సతీష్ కుమార్ శర్మ ఎదుట బైండోవర్ (సత్ప్రవర్తన హామీ) చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ...పట్టణానికి చెందిన పాత గంజాయి నేరస్తుడు మక్కల గంగాధర్ పై సస్పెక్ట్ షీట్ సైతం కలదని,రానున్న ఆరు నెలల కాలానికి గంగాధర్ తన నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో ఉండాలని సూచిస్తూ మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.అలాగే సింగరేణి కేకే ఓసిపి స్టోర్స్ లో మంగళవారం ముగ్గురు నిందితులు దొంగతనానికి యత్నించగా వారిలో ఇరువురు నిందితులైన బావండ్లపెల్లి శివ,సెగ్యం అజయ్ లను సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది పట్టుకొని పోలీసులకు అప్పగించడంతో వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని,అట్టి కేసులో పరారిలో ఉన్న మరో నిందితుడైన సల్ల వెంకటేష్ ను గురువారం అదుపులోకి తీసుకొని,అతనిని సైతం మండల తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ మాట్లాడుతూ నేర చరిత్రపై నిరంతరం పోలీసుల నిఘా కొనసాగుతుందని,నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తనతో ఉండాలని,అనవసరంగా జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమించితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంవత్సరాల తరబడి జైల్లోనే మగ్గే విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా పద్ధతులు మార్చుకొని తమపై ఆధారపడిన కుటుంబాలను పోషించేందుకు జీవనోపాధి కోసం మార్గాలను అన్వేషించాలని తహసిల్దార్ హితవు పలికారు.

# నర్వ మండలానికి రూ.35 లక్షలతో ఎఫ్ డిఆర్ నిదులు మంజూరు



**నారాయణపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమాబివృద్ధి మత్స్య క్రీడలు యువజన సర్వీసులశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో ప్రత్యేక చోరవతో నర్వ మండలంలోని వివిధ గ్రామాలకు దాదాపుగా రూ.35 లక్షలతో ఎఫ్ డి ఆర్ నిదులు11 పనులు అమలు కావడం జరిగిందని, నర్వ మండల అధ్యక్షులు చెన్నయ్యసాగర్ తోపాటు నర్వ మండల కేంద్రంలో మాదిరెడ్డి జలంధర్ రెడ్డి నివాసము దగ్గర మీడియా ముందు తెలిపారు. పనుల వివరాలు రాయికోడ్ నుండి కాత్రేవుపల్లి, లంకాల నుంచి ఉంద్యాల,కొత్తపల్లి నుంచి పెద్ద కడుమూరు రాంపూర్ నుంచి ఉందేకోడు,కల్వాల నుంచి కర్నే,కల్వాల నుంచి ముస లాయపల్లి,నాగిరెడ్డిపల్లి నుంచి ఉంద్యాల,చిత్తనూరు గేట్ నుంచి ఉందెకోడ్,యాంకి నుంచి బెక్కరపల్లి, జక్కన్నపల్లి నుంచి సిపూర్,శ్రీపూర్ నుంచి పెద్దకడుమూరు గ్రామాలకు మంజూరు కావడం జరిగిందన్నారు. అలాగే శుక్రవారం ఉదయం 8 గంటలకు మక్తల్ నియోజకవర్గనీకి సంఘం బండ ప్రాజెక్టు దగ్గర చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి, వివిధ అభివృద్ధి శంకుస్థాపనలకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరరా జనర్సింహ,పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధిశాఖ మంత్రి వాకి టి.శ్రీహరిలు వస్తున్నారు.కావునా నర్వ మండల ప్రజలు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్ డి.కృష్ణరెడ్డి డిసిసిజనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి,కిసాన్ సెల్ అధ్యక్షులు రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎల్.మహేష్,నర్వ గ్రామ అధ్యక్షులు సద్దల ఆంజనేయ రెడ్డి,రాజుపల్లి సంజీవరెడ్డి ఉందెకొడ్ కొండప్ప,బోయపాటి నర్సింహ,సాకలిబాబు,వెంకట్రామిరెడ్డి,గడ్డం నర్సింహ,సందిప్ రెడ్డి శేఖర్ రెడ్డి,గొల్ల మల్లేష్,సాకలి రవి సత్యారెడ్డి,మెట్ల శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్లు తొలగింపు..



**నారాయణపేట,అక్టోబర్ 16( సూర్యరేఖ):** మక్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలం, రాయికోడ్ గ్రామం నుండి నర్వ మండల కేంద్రం వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన కంప చెట్లు, మలుపు దారిలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది.ఇదివరకు తరచూ రహదారి వెంబడి ప్రమాదాలు సంభవించడం వలన రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వ మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులుఏల్లు బీసం చెన్నయ్య సాగర్ ను కలిసి వివరించడం జరిగింది..నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్పందించి జెసిబి సహాయంతో రహదారి పొడవునా ఎటువంటి ఆటంకం లేకుండా కంప చెట్ల ని తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని రాయికోడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుండి అభివృద్ధి పనులు చేయించడం జరిగింది.

## ప్రజల దాహార్తి తీర్చిన కాంగ్రెస్ నాయకుడు పంపరి లక్ష్మణ్.



**కామారెడ్డి,అక్టోబర్16 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 41వ వార్డులో మంచినీటి ఎద్దడి ఏర్పడడంతో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ 41వ వార్డు ఇంచార్జ్ లక్ష్మణ్ తన సొంత డబ్బులతో బోరు మోటర్ ఏర్పాటు చేసి కాలనీవాసుల తాగునీటి సమస్యను పరిష్కరించారు కాలనీవాసులకు మంచినీరు అందించడంతో కాలనీవాసులు పంపరి లక్ష్మణ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు పాల్గొన్నారు

## జూనియర్ కళాశాల విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన శిక్షణ..



**నారాయణపేట,అక్టోబర్16(సూర్యరేఖ)**ధన్వాడ మండల కేంద్రంలోని జీవీకే ఈఎంఆర్ఐ 108 అంబులెన్స్ ఆధ్వర్యంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సిపిఆర్(కార్డియోపుల్ మానరి రిషిస్కిటేషన్) పైఅవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.గుండెపోటు వచ్చినప్పుడు, తక్షణ సహాయం అందించడానికి సిపిఆర్ విధానం ఎలా చేయాలి అలాగేదాని ప్రాముఖ్యత ఏంటో గురించి ఈఎంటి భరత్ కుమార్ విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో 108నారాయణపేట జిల్లా మేనేజర్ సి.రాఘవేంద్ర, జూనియర్ కాలేజి ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఆంజనేయులు స్కూల్ సిబ్బంది సభ్యులు పైలట్లు ఆనంద్ రాజు ఈఎంటి భీంరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయులు గైర్హాజర్..

**ఉపాధ్యాయుల రాక కోసం విద్యార్థులు ఎదురుచూపులు..**

**బిక్కుతాండల్లో ఉపాధ్యాయుడి రాక కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు..**

**ఉపాధ్యాయుడు మధ్యాహ్నం నుంచి వెళ్లిపోవడంతో ఖాళీగా కూర్చున్న విద్యార్థులు..**




**నాగల్ గిద్ద,అక్టోబర్16(సూర్యరేఖ)** నాగల్ గిద్ద మండలం పరిధిలోని శ్యామనాయక్ తాండ..బిక్కు.తాండలలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు సరిగ్గ సమయపాలన పాటించకపోవడంతో పాటు మధ్యాహ్నం వరకు విధులు నిర్వహించి.. వెళ్ళిపోతున్నారూ..తరచూ విధులకు గైర్హాజరు అవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు గురువారం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తమ తాండలలో రెగ్యులర్‌గా విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు నియమించి తమ పిల్లల భవిష్యత్తును కాపాడే బాధ్యత అధికారులు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# ఆదమరిస్తే చుక్కలు చూడాల్సిందే





**ప్రమాదాలు జరిగితే గాని పట్టించుకోరా..?**
**మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారి దుస్థితి..**

**కొల్చారం,అక్టోబర్16(సూర్యరేఖ)** అదమరిస్తే అంతే మెదక్ జిల్లా కొల్చారం మండలం మండల పరిధిలోని మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై గత కొన్ని నేలలుగా ఏర్పడిన గుంతలు వర్షాకాలంలో నీటిలో నిండిపోవడంతో మరింత లోతుగా మారి వాహనాలకు ప్రాణాపాయం కలిగిస్తు న్నాయి.రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనాలు దారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురైన సంఘటన పెరుగుతున్నాయి.కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ఏడుపాయల కమాన్ వద్ద నుండి రంగంపేట వరకు మూలమలుపు రహదారి పూర్తిగా ధ్వంసం అయింది.రోడ్డు మధ్యలో గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులకు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొల్చారం మండలానికి చెందిన వివిధ గ్రామాల ప్రజలు, ప్రయాణికులు గుంతలు ఉండడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు.ప్రధాన రహదారిపై అధికారులు వెళుతున్నప్పటికీ కూడా ఇట్టి రోడ్డును చూసి కూడా స్పందించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజలు మాట్లాడుతూ... గత వారం రోజులైతే కొనుగోలు కేంద్రాల నుండి వడ్ల లోడుతో లారీలు వెళ్తాయి.కనీసం అప్పటి వరకు ఆర్ అండ్ బిఅధికారులు,సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను పూడ్చి వేయాలని ప్రయాణికులు కొల్చారం మండలం వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై ఈనెల 18న రాష్ట్ర బంద్

**బీసీ రిజర్వేషన్ల అమలుకై తెలంగాణ సాధన రీతిలో పోరాటం..**
**రేపటి రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి..**
**పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపు..**



**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు తీర్పు,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ,బీసీ రిజర్వేషన్లు 42శాతం సాధనే లక్ష్యంతో తెలంగాణ ఉద్యమ రీతిలో చేపట్టిన బీసీ రిజర్వేషన్ల సాధన పోరాటంలో భాగంగా రేపు (18 తారీఖున) తలపెట్టిన రాష్ట్ర బంద్ ను రాజకీయ పార్టీలు,కుల సంఘాలు,యూనియన్ లు,వ్యాపారులు,కార్మిక కర్షకులు,మద్దతు నిస్తూ మందమర్రి పట్టణంలో బంద్ ను విజయవంతం చెయ్యాలని పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. బీసీ రిజర్వేషన్ల విషయంలో న్యాయస్థానం స్టే ఇచ్చిన నేపథ్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో పట్టణ జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ... ఉత్పత్తి, ఉత్పాదక అధిక సంఖ్యలో కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూ,బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రల వల్ల 42శాతం రిజర్వేషన్ కు హైకోర్టు స్టే ఇవ్వడం జరిగిందని,ఇది అగ్రకులాల కుట్ర అని ఇకనైన వారి కుట్రలు మానుకోవాలని హితవు పలికారు. బీసీల హక్కుల కోసం ఈనెల 18 జరగబోయే రాష్ట్ర బంద్ పిలుపుకు అన్ని కుల సంఘాలు విద్యార్థి సంఘాలు,కార్మిక సంఘాలు కర్షక సంఘాలు,వ్యాపార సంఘాలు ఆటో యూనియన్ లు,మహిళా సంఘాలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ముఖ్యంగా పట్టణంలోని అన్ని కుల సంఘాలు మద్దతు తెలుపుతూ నిరసన ర్యాలీలో పాల్గొనాలని వారు కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య,ఉద్యోగ, చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినపుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని ఆదిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని,బీసీ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు సకినాల శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్,గౌరవ అధ్యక్షులు పోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు ముఖ్య సలహాదారులు రాంసాని శేఖర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు దేవరపల్లి ప్రభాకర్,వై రాజు,ఆర్గనైజ్ సెక్రెటరీలు జమాల్ పూరి నర్సోజి,ఎగ్జిక్యూటింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్ల సారంగపాణి,మునిశెట్టి సత్యనారాయణ,పోలు సంపత్ పోల్ కుమార్, నరసింహాచారి,రాయబారపు వెంకన్న సముద్రాల శ్రీనివాస్ తరిగొప్పుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**బి.ఎల్.ఓ.లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి..**
**ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి..**
**ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో**
**వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ**

**నారాయణపేట,అక్టోబర్16(సూర్యరేఖ)**పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి,ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారాస మీక్షించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం,నూతన ఓ టర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధపెట్టి వెంటనేపరిష్కరించాలని అన్నారు.ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం6, 7,8 దరఖాస్తులకు సంబంధించి,నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజులలోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ. )నియామకం పూర్తికావాలని, బిఎల్ఓలకు ఐడికార్డులు జారీ చేయాలన్నారు.నూతన ఓటర్ల కు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ...స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంత మంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలన్నారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి,సి,డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సై ల్ చేసుకోవాలని చెప్పారు.ఈసమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభచాటిన శ్రీచైతన్య విద్యార్థులు



**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** జాతీయ స్థాయిలో ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఒలంపియాడ్ పరీక్షల్లో భాగంగా నాలెడ్జ్ అసెస్మెంట్ (కెఎటి) పరీక్షలో స్థానిక మందమర్రి శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 6,7,8,9,10 తరగతులకు చెందిన విద్యార్థులు ఏకంగా 49మంది మొదటి లెవెల్లో అద్భుతమైన మార్కులు సాధించి 2వ లెవెల్ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బహుళ ఎంపిక ప్రశ్నల నుండి విశ్లేషణాత్మక సమస్య పరిష్కార నైపుణ్యాలను పరీక్షించే ప్రశ్నలు ఈ నాలెడ్జ్ అసెస్మెంట్ పరీక్షలో ఉంటాయని తద్వారా విద్యార్థి జ్ఞానం సామర్థ్యాలను మూల్యాంకనం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని,ఒత్తిడిని ఎదుర్కొన్న సమయంలో వారి నైపుణ్యాలను అంచనా వేయడానికి రూపొందించబడిన పరీక్ష అని తెలిపారు. ఈ సందర్భంగా చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య,మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ బి.నాగరాజు చక్కటి ప్రతిభ కనబర్చిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తినేని రమేష్,డీన్ డి.నాగేశ్వర్ రావు,సిబ్యాచ్ ఇంచార్జ్ బి.లావణ్య ఒలంపియాడ్ ఇంచార్జ్ డి. శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫిజియోథెరపీ కార్యక్రమం..




**నారాయణపేట,అక్టోబర్16(సూర్యరేఖ)**దామరగిద్ద మండల కేంద్రంలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో ప్రతి మంగళవారం,గురువారం ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి 18 సంవత్సరాల లోపు విద్యార్థులకు ఫిజియోథెరపీ కార్యక్రమం ఉంటుంది. గురువారం ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ కృష్ణారెడ్డి తనిఖీ చేసి,డాక్టర్ శివాని ద్వారా జరుగుతున్నటు వంటి ఫిజియోథెరపీ విద్యార్థుల వివరాలు తెలుసుకొని తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఫిజియోథెరపీ వల్ల సిడబ్ల్యూఎస్ ఎన్ (ప్రత్యేక అవసరాలు కలిగినటువంటి విద్యార్థులు)విద్యార్థులు మానసికంగా శారీరకంగా ఎదుగుదల పొందుతారని తమ పనులు వారు సొంతంగ చేసుకునే విధంగా పరిపక్వత చెందుతారనితెలియ జేశారు.మండలంలోని 18 సంవత్సరాలలోపు ఉన్న విద్యార్థులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.అదే విధంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థుల స్థాయిని పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు అందించారు.

## విజయవంతం అయిన జిల్లా స్థాయి చదరంగం పోటీలు..



**నారాయణపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో 69వ ఎస్ జిఎఫ్ క్రీడల్లో భాగంగా నారాయణపేట జిల్లా స్థాయి అండర్ 14,అండర్ 17బాలబాలికల చదరంగ పోటీలు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల నుండి సుమారు 120మంది విద్యార్థులు పాల్గొన్నారు.అండర్ 14, అండర్ 17 బాలబాలికలకు వేరువేరుగా పోటీలు నిర్వహించారు.దీనిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అండర్14బాలికల విభాగం నుండి5 గురు,బాలుర విభాగం నుండి 5గురు,అండర్ 17లో బాలికల నుండి 5గురు,బాలుర నుండి 5 గురు సెలెక్ట్ అయ్యారని వీరు ఈనెల 18న వనపర్తిలో జరిగే ఉమ్మడి మహబూబ్ నగర్ స్థాయి పోటీలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.ఈపోటీలు ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు లు మోహన్ పర్యవేక్షణలో జరిగాయి.ఈ కార్యక్రమంలో ఎస్ జిఎఫ్ మాజీ సెక్రెటరీ నర్సిములు,పిడిలు రత్నయ్య,బాలరాజ్, వెంకటేష్ రామకృష్ణ రెడ్డి,అక్తర్ పర్వీన్ అనంత సేన కతలప్ప,కృష్ణవేణి పిఈటిలు బసంత్ రెడ్డి,రాజేష్, చక్రిలు పాల్గొన్నారు.

## పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**బి.ఎల్.ఓ.లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి..**
**ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి..**
**ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో**
**వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.**

**నారాయణపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి,ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారాస మీక్షించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్,ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.బూత్ స్థాయి అధికారుల నియామకం,నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధపెట్టి వెంటనేపరిష్కరించాలని అన్నారు.ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి,నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజులలోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ. )నియామకం పూర్తికావాలని, బిఎల్ఓలకు ఐడి కార్డులు జారీ చేయాలన్నారు.నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు.వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లా డుతూ...స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంత మంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి,సి,డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని చెప్పారు.ఈసమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠంగా సాగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్







**నాలుగు రోజులుగా సాగిన మందమరి ప్రీమియర్ లీగ్**

**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** యువత చెడు మార్గాలను ఎంచుకోకుండా సన్మార్గంలో ప్రయాణించాలనే ఉద్దేశంతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నమని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గత నాలుగు రోజులుగా జరిగిన మందమరి ప్రీమియర్ లీగ్ గురువారంతో ముగిసింది.సజ్జు లెవన్ వర్సెస్ ఓ జి లేవన్ మధ్య గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది.ఈ పోటీల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 92 పరుగులు చేసి సజ్జు లెవెన్ జట్టుకు 93 పరుగుల లక్ష్యాన్ని 93 పరుగుల లక్ష్యాన్ని సజ్జు లెవన్ జట్టు మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఇంకా మూడు ఓవర్లు మిగిలి ఉండగానే చేదించింది.ఈ పోటీల్లో గెలుపొందిన నిర్వాహకులకు నగదు ప్రోత్సాహంతో పాటు బహుమతులను అందజేశారు.సజ్జు లెవెన్ జట్టులో వేణు 34 బంతుల్లో 49లో పరుగులు చేసి ఈ జట్టుకు విజయాన్ని అందించిన ఇటి క్రీడాకారునికి మ్యాన్ ఆఫ్ దమ్యాచ్ కు ఎంపికయ్యాడు. అనంతరం ఈరుజట్ల సారథులు మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడల పట్ల ఆసక్తి చూపాలని తద్వారా దేహదారు ఢ్యాం పెంపొందించవచ్చునని తెలిపారు.

## ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమే..

**వలిగొండ,అక్టోబర్16(సూర్యరేఖ)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని సీనియర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈతాప రాములు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆయన మండల కేంద్రంలో ఒక పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ...బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని,బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలు పైస్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన విమర్శించారు.భేషరతుగా బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్ లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## శబరిమలై పాదయాత్రలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్




**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండి అంతా సంతోషంగా ఉండాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఏడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.దివ్య జ్యోతి శబరిమల మహా పాదయాత్ర 130 స్వాములు గురువారం కొత్తూరులో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారిని కలిసి అన్నదాన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వాముల యాత్ర నిర్విఘ్నంగా సాగాలని కోరుకోవడంతో పాటు వారికి మెడికల్ కిట్ ను అందించారు.అనంతరం మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ...స్వామియే శరణం అయ్యప్ప అంటూ స్వాములు శబరిమలై యాత్రకు బయలు దేరారని వివరించారు.తమ పాదయాత్రలో జాగ్రత్తలు పాటిస్తూ యాత్రను కొనసాగించాలని ఆకాంక్షించారు.ఆ స్వామి ఆశీస్సులతో భక్తులందరూ యాత్రను విజయవంతంగా పూర్తి చేయాలని కోరుకుంటున్నట్లు వివరించారు.అనంతరం ముత్యం రెడ్డి,మాణిక్ రెడ్డి నేతృత్వంలో జరగనున్న యాత్రలో వారిని కలిసి సన్మానించారు.

## రామాయంపేట అభివృద్ధి పథంలో మరో అడుగు..



**రామాయంపేట,అక్టోబర్ 16(సూర్యరేఖ)**మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపల్ పరిధిలోని రామాయంపేట తాండ,కోమటిపల్లి గ్రామ శివారులో గల టీఎస్ మోడల్ స్కూల్ వద్ద నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు అధ్యక్షత వహించారు.సుమారు రూ.90 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ సీసీ రోడ్డుల నిర్మాణ పనులు స్థానిక ప్రజల దీర్ఘకాలపు అభిలాషగా నిలిచాయి.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తండావాసులు పెద్ద ఎత్తున హాజరై ఆనందం వ్యక్తం చేశారు.ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడం ద్వారా ప్రాంత అభివృద్ధి మరింత వేగం అందుకుంటుందని చౌదరి సుప్రభాత్ రావు మీడియా సమావేశంలో తెలిపారు..

## శ్రీమత్స్యగిరి ఆలయంలో హుండీలు లెక్కింపు..



**వలిగొండ,అక్టోబర్16(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోగల శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలోని హుండీలు గురువారం లెక్కించగా 114 రోజులకు గాను రూ.11 లక్షల 93 వేల 431 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమీషనర్ భాస్కర్,ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి,ఆలయ ధర్మకర్తలు,ఆలయ పండితులు,సిబ్బంది,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## దివీస్ సౌజన్యంతో విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలు పంపిణీ




**వలిగొండ,అక్టోబర్16(సూర్యరేఖ)** మండల పరిధిలోని గురువారం గోకారం జాలుకాల్వ, నెమిలకాల్వ,గోల్నేపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలోని 245 మంది విద్యార్థులకు 2 లక్షల 20 వేల విలువగల స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాలు దివీస్ సౌజన్యంతో అధికారులు విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నాగేష్, నర్సిరెడ్డి పావని జ్యోతి సుజాత కృష్ణవేణి లింగయ్య, దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాటూర్ లో ఈ-కేవైసీ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో..



**అందోల్,అక్టోబర్16(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మాటూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు సంబంధించిన ఈ కేవైసీ సర్వేను ఎంపీడీఓ మహమ్మద్ షరీఫ్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ కేవైసీ ప్రక్రియను పరిశీలించామని,ప్రతి ఒక్క కూలి ఈ-కేవైసీని తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో ఎపిఓ రమేశ్,పంచాయతీ కార్యదర్శి జావేద్ పాషా,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్ సీనియర్ మెట్ బేగారి తిపన్న,ఉపాధి హామీ కూలీలు బేగారి ప్రవీణ్ శివకుమార్ చంద్రయ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఉత్తమ ఫలితాలు..

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**



**నారాయణపేట,ఆక్టోబర్16 (సూర్యరేఖ)** గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ సిబ్బంది సమావేశం ఏర్పాటు చేసి వారిని అభినందిస్తూ అదనపు కలెక్టర్ సంచిత్ గంగువార్,తో కలిసి జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు గూడు కల్పించాలని ఇందిరమ్మ ఇళ్ళు పేరుతో ఐదు లక్షలతో ఇంటి నిర్మాణాలు చేపట్టిందన్నారు.నారాయణపేట జిల్లా ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ ప్రదర్శించిందని రాష్ట్ర హౌసింగ్ ఎండి గౌతమ్ ప్రశంసించారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి కృషి చేసిన హౌసింగ్ సిబ్బందినీ జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.అనంతరం హౌసింగ్ పీడీ శంకర్ ని సన్మానం చేశారు.

## గల్లంతైన యువకుని శవం లభ్యం..





**కొల్చారం,అక్టోబర్16 (సూర్యరేఖ)** గత మూడు రోజుల క్రితం కొల్చారం మండలం చిన్న ఘనపూర్ శివారులోని ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరానదిలో గల్లంతైన యువకుడి మృతదేహం గురువారం లభించింది.మూడు రోజుల క్రితం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కన్నెబోయిన సురేష్ (23)ఘనపూర్ ప్రాజెక్టు దిగువ భాగంలో చేపల వేటకు వెళ్లి కాలుజారి మంజీరా నదిలో పడి గల్లంతయ్యాడు.గత మూడు రోజుల నుంచి సురేష్ మృతదేహం కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలు చేపట్టారు.గురువారం మధ్యాహ్నం ప్రాజెక్టు దిగువ భాగంలోని తుమ్మల బొడ్డే ప్రాంతంలో సురేష్ మృతదేహం లభించింది.మృతుని తల్లిలక్ష్మి ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై మమ్మద్ మోహినుద్దీన్ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## ఈనెల 18న బంద్ ను జయప్రదం చేయాలి..

**వలిగొండ,అక్టోబర్16(సూర్యరేఖ)** ఈనెల 18వ తేదీన నిర్వహించనున్న బంద్ ఫర్ జస్టీస్ ను జయప్రదం చేయాలని బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని స్వర్ణకారుల భవనంలో నిర్వహించిన అఖిలపక్ష పార్టీ లు,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బంద్ ఫర్ జస్టిస్ అనే పిలుపుతో ఈనెల 18న నిర్వహించనున్న బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు,విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలకు న్యాయమైన డిమాండ్ రిజర్వేషన్ల అమలుకై పోరాటం కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి,సలిగంజి వీరస్వామి,సిర్పంగిస్వామి,సుక్క శ్రీకాంత్ శీలం స్వామి,దుబ్బ దానయ్య,ఎల్లంకి మహేష్,పల్లెర్ల రామచంద్ర రాపోలు పవన్ కుమార్,బాలాచారి బత్తిని బిక్షపతి, దుబ్బ లింగం,వేల్పుల యాద మల్లయ్య యాదవ్,చిలుగూరి సత్తిరెడ్డి,చెరుకు శివయ్య,బోళ్ళ శ్రీనివాస్ కొండూరు భాస్కర్,కాసుల వెంకన్న,పాలకూర్ల వెంకటేష్,గర్దాస్ నరసింహ కొండూరు సత్తయ్య,బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్ సోమేష్ బిఎస్పి చేగూరి అజయ్,జువ్వగోని శంకరయ్య,మస్క నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలి..

**కూరగాయల యాజమాని గొలుసుల నరసింహ**



**వలిగొండ,అక్టోబర్16 (సూర్యరేఖ)** మండల కేంద్రంలో తెలంగాణ కూరగాయల మార్కెట్ నడిపించుకుంటున్న కూరగాయల యాజమాని గొలుసుల నరసింహ అతని ఆవేదన వర్ణాతితం.. వివరాల్లోకి వెళ్ళితే...యాదాద్రి భువనగిరి జిల్లా బీసీ వెల్ఫేర్ స్కూళ్లకు కూరగాయలు సప్లై చేస్తున్నారు. ఆరు నెలల నుండి బిల్లు రాకపోవడం వల్ల యజమాని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.లక్షలు అప్పు తీసుకవచ్చి పెట్టుబడి పెట్టి కూరగాయలు సప్లై చేస్తే ఇప్పటివరకు బిల్లు రాకపోవడం వల్ల భార్య పిల్లలము ఎలా బతకాలి పిల్లలమ,ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలని అతను ఆవేదన వ్యక్తం చేశారు.నాణ్యమైన కూరగాయలు కావాలి,సంక్షేమం జరగాలని అధికారులు ఒత్తిడి చేస్తున్న కానీ ఆరు నెలల నుండి బిల్లు రాకుంటే ఎలా బ్రతకాలి ఒక్కసారి ప్రభుత్వం ఆలోచించాలి.ఇప్పటికైనా పెండింగ్ ఉన్న బిల్లును విడుదల చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు


# రన్నింగ్లో ట్రావెల్స్ బస్సు టైర్ పేలింది.. తప్పిన పెను ప్రమాదం




**రాజేంద్రనగర్ లో పెను ప్రమాదం తప్పింది..**
**ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.**

**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)** హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై వేగంగా వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు టైర్ పేలింది. దీంతో బస్సు అదుపు తప్పి ముందున్న మరో వాహనాన్ని ఢీకొట్టింది.ఈ బస్సు ప్రమాదంలో 9 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి.వివరాల్లోకి వెళితే...బస్సు నాగపూర్ నుంచి గచ్చిబౌలి మీదుగా శంషాబాద్ వైపు అతి వేగంగా వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు టైర్ బ్లాస్ట్ అయ్యింది.బస్సు ను కంట్రోల్ చేసేందుకు డ్రైవర్ ప్రయత్నించినా కంట్రో ల్ కాలేదు.దీంతో బస్సు అదుపుతప్పి శంషాబాద్ నుండి గచ్చిబౌలి వైపు వెళుతున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టింది.రెండు వాహనాలు నుజ్జు నుజ్జు అయ్యాయి.బస్సులో ఉన్న 9 మంది ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. బస్సు డ్రైవర్ అప్రమత్తం కావడంతో రాజేంద్రనగర్ లో పెను ప్రమాదం తప్పింది.బస్సు డ్రైవర్ అప్రమత్తం కావడంతో ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. రాజేంద్రనగర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.రెండు వాహనాలను ఓఆర్ఆర్ మీది నుంచి తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# కోళ్ల పెంపకంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలి





**పీవీఎన్ఆర్ వెటర్నరీ వర్సిటీ విస్తరణ సంచాలకులు**
**డాక్టర్ ఎం.కిషన్ కుమార్**

**రాజేంద్రనగర్,అక్టోబర్16(సూర్యరేఖ)**రైతులు కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి అవకాశాలు,గ్రామీణ మహిళలు ఆర్థిక అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పీవీ నర్సింహ్మారావు వెటర్నరీ యూనివర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.కిషన్ కుమార్,కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధురీలు అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పీవీ నరసింహ రావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో కోళ్ల పరిశోధనా కేంద్రంలో "రాజశ్రీ కోళ్లు పెంపకంతో గ్రామీణ ప్రజలకు ఉపాధి" అనే అంశంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కృష్ణదైద,డాక్టర్ డి.అనిల్ పవన్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్సిటీ విస్తరణ సంచాలకులు డాక్టర్ ఎం.కిషన్ కుమార్, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.మాధురీలు హాజరై సూచనలు సలహాలు ఇచ్చారు.ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డి.అనిల్ పవన్ గుడ్ల నాణ్యత రంగుల గుడ్ల ఉత్పత్తిలో దాన ప్రాముఖ్యతపై విశ్లేషణాత్మకంగా శిక్షణ ఇచ్చారు.అగ్రానమీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ రామకృష్ణ పెరటికోళ్ల పెంపకంలో సంప్రదాయేతర దానా వినియోగంపై ప్రయోగాత్మక వివరాలు అందించి సందేహాల నివృత్తి చేశారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వినయశ్రీ సాంప్రదాయ పద్ధతుల ద్వారా నాటు కోళ్ల పెంపకంపై రైతులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సుమారు 60 మంది రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.రైతులు రాజశ్రీ కోళ్ల పెంపకం ద్వారా గుడ్లు,మాంసం ఉత్పత్తితో పాటు గ్రామీణ ఉపాధి అవకాశాల విస్తరణపై అవగాహన పొందారు.ప్రధాన శాస్త్రవేత్త,హెడ్ డాక్టర్ కృష్ణ దైద మాట్లాడుతూ...రైతులు ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని ఉపయోగించి కోళ్ల పెంపకాన్ని వ్యవస్థీకృత వ్యాపార సరళిలో అభివృద్ధి చేయాలని,దానివల్ల గ్రామీణ స్థాయిలో స్థిరమైన ఆదాయ వనరులు ఏర్పడతాయని సూచించారు.

## ఐఎన్టియుసి నాయకునికి ఘన సత్కారం



**మందమర్రి,అక్టోబర్16(సూర్యరేఖ)** ఐఎన్టియుసి కేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సత్యనారాయణ-సుశీల దంపతులను ఘనంగా సత్కరించారు.పట్టణంలోని మేదరి బస్తీలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కాలనీ వాసులు సత్యనారాయణ దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సత్యనారాయణ మాట్లాడుతూ...యూనియన్ నాయకత్వం తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని యూనియన్ అభివృద్ధికి,కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.స్వార్థ ప్రయోజనాలు లేకుండా నిస్వార్థంగా సేవలందిస్తానని ఆయన స్పష్టం చేశారు. యూనియన్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సన్మానించిన కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.అంతే కాకుండా తనకు పదవి రావడానికి సహకరించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్,కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపెల్లి సమ్మయ్య,ఏరియా ఉపాధ్యక్షులు దేవి భూమయ్యలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పిల్లి సాయిలు,తులసి మదన్ నిచ్చకోల నాగేశ్వరరావు,పిల్లి రవి,తోట నరహరి,ఆకుదారి లక్ష్మీనారాయణ నూతి అంజయ్య,నర్సింగోజు వీరబ్రహ్మాచారి మాదరి కీర్తిరావు, మొలుమూరి రమేష్,మంత్రి నర్సయ్య కొంటూ రాజనర్సు,లక్ష్మణ్, శనిగారపుచంద్రమౌళి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**ఆశాలకు 26 వేల కనీస వేతనం చెల్లించాలి..**
**ఈనెల 25న జరిగే ఆశ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చెయ్యండి..**
**ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.సమ్మక్క**



**మంచిర్యాల,అక్టోబర్16 (సూర్యరేఖ)**ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆశాలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.సమ్మక్క కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బెల్లంపల్లి సీఐటీయు కార్యాలయంలో కామ్రేడ్ గోమాస ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.సమ్మక్క మాట్లాడుతూ... ఆశా వర్కర్లుగా కొన్ని యేళ్ళుగా పేదలకు వైద్యం అందిస్తూ,అనేక ఇబ్బందులు పడుతూన్నామని,కనీస వేతనం, ఉద్యోగ భద్రత,పెన్షన్ ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని అనేక ఆందోళన పోరాటాలు చేసినప్పటికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాల విధానాలు నిరసిస్తూ మన హక్కుల సాధనకై జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు)3వ జిల్లా మహాసభలు అక్టోబర్ 25న మంచిర్యాల పట్టణంలో జరుగుతున్నాయని జిల్లాలోని అన్ని పీహెచ్సిల నుండి ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయగలరని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, మండల కన్వీనర్ చల్లూరి దేవదాస్,తదితరులు పాల్గొన్నారు.

## అటవీ చట్టాల ఉల్లంఘనకు తావు లేదు..

**ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్**



**రామాయంపేట,అక్టోబర్16(సూర్యరేఖ)** మెదక్ జిల్లా రామాయంపేట మండలంలో అటవీ చట్టాల ఉల్లంఘనకు తావులేదని జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి జోజి స్పష్టం చేశారు.గురువారం రామాయంపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాన్ని సందర్శించిన జోజి రెవెన్యూ మరియు ఫారెస్ట్ సంబంధిత పలు రికార్డులను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా రామాయంపేట ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ...ఫారెస్ట్ పరిధిలో అక్రమంగా ఇసుక కలప వన్య సంపదను తరలించే వారిపై ఎలాంటి సానుభూతి చూపబోమని, కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయ పొలాల చుట్టూ ఫెన్సింగ్కి పవర్ సప్లై ఇవ్వడం వలన అడవి జంతువులు విద్యుత్ షాక్కు గురై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యలు చేపట్టే రైతులు లేదా వ్యక్తులపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.అటవీ ప్రాంతాల్లో ట్రాక్టర్లు,జెసిబీలు, డోజర్లు ఉపయోగించి చెట్ల త్రవ్వకాలు,ఇసుక తవ్వకాలు నిర్వహించే వారిపై వారి వాహనాలను సీజ్ చేసి,కఠిన చర్యలు తీసుకుంటామని రేంజర్ విద్యాసాగర్ స్పష్టం చేశారు.అటవీ సంపదను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని ఫారెస్ట్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారంలో వైఫల్యమైన ప్రభుత్వం..

**వంద రోజుల ప్రణాళిక కథ ముగిసింది..**
**గుడ్ మార్నింగ్ మణికొండతో అనేక సమస్యల పరిష్కారం..**
**మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ**



**మణికొండ,అక్టోబర్16(సూర్యరేఖ)** ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ప్రస్తుత ప్రభుత్వం పారిశుద్ధ్యం మెరుగు పరచడం వ్యర్థాల నిర్వాహణ తడి పొడి చెత్తను వేరు చేయడం ఆస్తుల మదింపు వంటి అంశాలతో పట్టణాభివృద్ధి లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక పేరుతో నిర్వహించిన కార్యక్రమం వృధా అయ్యిందని వ్యాఖ్యానించారు.అందుకు బదులుగా తాము బీఆర్ఎస్ పార్టీ తరపున చేపట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఎంతగానో తోడ్పడిందని వ్యాఖ్యానించారు.అందులో భాగంగా గురువారం పైపులైన్ పరిసరప్రాంతాల్లో పర్యటించారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వ హయాంలో గండిపేట నుండి మిరాలం ట్యాంకు వరకు గురుత్వాకర్షణ శక్తితో మంచినీటి సరఫరా కొరకు కాలువను (క్యాండుట్) కట్టారని,కానీ నిర్వాహణ చేపట్టడంలో వైఫల్యం చెందుతున్నట్లు మండిపడ్డారు.నీటి ప్రవాహానికి కనీసం చిన్నపాటి మరమ్మత్తులు చేయకపోవడంతో క్యాండుట్ కు లీకేజీలు ఏర్పడి రోడ్లపై ప్రవహిస్తున్నా సదరు అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు.ఈ విషయమై జలమండలి అధికారులకు పలుమార్లు పిర్యాదు చేసినా స్పందించకపోవడం అధికారుల పని తీరుకు అద్ధం పడుతుందన్నారు. చెత్తా చెదారం పేరుకొని దోమలకు నిలయమై పసివాళ్ళు,వయోజనులు అనారోగ్యం పాలవుతున్నారని,ఆపై పెచ్చు జల ప్రవాహానికి బురదగా మారిన రహదారుల వెంట నడువడానికి ప్రజలు,వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు.వీధిదీపాలు సక్రమంగా వెలుగక,ఉన్న కొన్నింటికి చెట్టు కొమ్మలు అడ్డు రాగా వీధి మొత్తం చీకటి మయంగా ఉంటుందని ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు.కావున సంబంధిత అధికారులు వారి వారి స్థాయిలో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయాలని,బిఆర్ఎస్ పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి,లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్,కిరణ్ యాలాల,ఆరీఫ్ మహమ్మద్,సుమనళిని,బాబు రావు,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అదిరిపోయే యాక్షన్ సీన్లతో 'కాంతార చాప్టర్ 1' కొత్త ట్రైలర్




రిషబ్ శెట్టి తెరకెక్కించిన కాంతార చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. అక్టోబర్ 2న విడుదలైన ఈ చిత్రం ఇప్పటి వరకు రూ. 680 కోట్లకు పైగా వసూళ్లను సాధించి పలు రికార్డులను బద్దలు కొడుతోంది. ఇప్పటికీ అత్యధిక థియేటర్స్‌లో రన్ అవుతున్న ఈ చిత్రం నుంచి కొత్త ట్రైలర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. దీపావళి కానుకగా గురువారం విడుదలైన ఈ కొత్త ట్రైలర్ సినిమాలోని కీలక సన్నివేశాలన్నింటిని చూపించారు. యాక్షన్ సీన్లను హైలెట్ చేస్తూ ఈ ట్రైలర్‌ని కట్ చేశారు. రిషబ్ శెట్టి స్వీయదర్శకత్వంలో హీరోగా నటించి ఈ చిత్రంలో యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ కనిపించింది. గుల్షన్ దేవయ్య కీలక పాత్ర పోషించాడు. హొంబలే ఫిలింస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించింది.

# విజయ్ దేవరకొండ సూపర్ లైనప్.. 'మనం' దర్శకుడితో రౌడీ హీరో క్రేజీ ప్రాజెక్ట్



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ ఇటీవల 'కింగ్‌డమ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో విజయ్ తన కెరీర్‌ను మరింత స్పీడ్ పెంచాడు. ప్రస్తుతం అతను తన కొత్త ప్రాజెక్టులతో బిజీగా దూసుకుపోతున్నాడు. ఇప్పటికే శ్యామ్ సింగ రాయ్ దర్శకుడు రాహుల్ సంక్రిత్యన్‌తో కలిసి ఒక సినిమా చేస్తుండగా..ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత రవి కిరణ్ కోల దర్శకత్వంలో మరో ఆసక్తికరమైన చిత్రంలో నటించబోతున్నాడు. ఈ రెండు సినిమాలు ఇప్పటికే టాలీవుడ్ సర్కిల్స్‌లో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. అయితే ఇవి కాకుండా మరో సూపర్ క్రేజీ కాంబినేషన్ గురించి లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది 'మనం', 'గ్యాంగ్ లీడర్', '24' వంటి సూపర్ హిట్ మూవీస్‌తో తన మార్క్ చూపిన స్టార్ డైరెక్టర్ విక్రమ్ కే కుమార్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను విజయ్ దేవరకొండతో చేయబోతున్నట్లు సమాచారం. ఈ కాంబో గురించి టాలీవుడ్ ఇండస్ట్రీలో మంచి బజ్ నెలకొంది. విక్రమ్ కే కుమార్ స్టోరీటెల్లింగ్ స్టైల్ ఎమోషనల్ డ్రామా, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్ మిక్స్ విజయ్ దేవరకొండ ఎనర్జిటిక్ యాక్టింగ్‌తో కలిస్తే ఏం మ్యాజిక్ జరుగుతుందో అని ఫ్యాన్స్ ఊహిస్తున్నారు. ఇది విజయ్ కెరీర్‌లో మరో మైలురాయి కావచ్చని అంచనా వేస్తున్నారు. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# 'కె-ర్యాంప్' టీజర్, ట్రైలర్‌తో డీజే మిక్స్

తన సినిమాలను ప్రేక్షకులకు రీచ్ చేసేందుకు సాధ్యమైనంత కొత్తగా ప్రయత్నిస్తుంటారు యంగ్ హీరో కిరణ్ అబ్బవరం. ఆయన తన లేటెస్ట్ మూవీ కె-ర్యాంప్‌పై కూడా ఆడియెన్స్ లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నారు. గతంలో తన సినిమా 'ఎస్ఆర్ కల్యాణమండపం'కు డీజే మిక్స్ చేసి ఆ కంటెంట్ ను వైరల్ చేశారు. ఇప్పుడు '%ఖ%-ర్యాంప్' టీజర్, ట్రైలర్ తో డీజే మిక్స్ చేసి యూత్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేస్తున్నారు. ఈ డీజే మిక్స్ "%ఖ%-ర్యాంప్" మీద ఒక వైబ్ క్రియేట్ చేస్తోంది. టీజర్, ట్రైలర్ లో పేలిన డైలాగ్స్ అన్నీ ఈ డీజే మిక్స్ లో యాడ్ చేయడం కొత్త ఫీల్ కలిగిస్తోంది. జైన్స్ నాని దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్ గా నటిస్తోంది. దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.

# హీరోయిన్‌గా చాన్స్ అందుకున్న సంయుక్త!



బింబిసారా, సార్, విరూపాక్ష వంటి సినిమాలతో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న హీరోయిన్ సంయుక్త.. ప్రజెంట్ భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులు అనౌన్స్ చేస్తుంది. ఇప్పటికే ఈ అమ్మడు చేతిలో అఖండ 2, స్వయం భూ, నారీ నారీ నడుమ మురారి చిత్రాలతో పాటు.. పూరిసేతుపతి ప్రాజెక్టులో కూడా భాగం అయింది. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఈ హీరోయిన్ ఓ లేడీ ఓరియెంటెడ్ చిత్రాన్ని ఓకే చేసినట్లు తెలుస్తుంది. చాలా ఏళ్ల క్రితం వెంకటేష్ హీరోగా వచ్చిన 'చింతకాయల రవి' సినిమాకు దర్శకత్వం వహించిన యోగి.. ఇప్పుడు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్నట్లు టాక్. ఈయన ఓ లేడి ఓరియెంటెడ్ మూవీని ప్లాన్ చేస్తున్నాడట. దీనికి 'బ్లాక్ గోల్డ్' అనే టైటిల్ అనుకుంటున్నట్లు టాక్. హాస్య మూవీస్ పతాకంపై రాజేష్ దండ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారని తెలుస్తుండగా.. ఇందులో ప్రధాన పాత్ర కోసం సంయుక్తను ఓకే చేసినట్లు టాక్. అంతే కాకుండా.. దీనికి సంబంధించి ఇప్పటికే 50% షూటింగ్ కంప్లీట్ అయినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ నడుస్తుండగా.. దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. త్వరలో వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.



## బాహుబలి: ది ఎపిక్‌కి సరికొత్త సవాల్.. ఆ రికార్డులని బ్రేక్ చేస్తుందా?

టాలీవుడ్‌లో రీ రిలీజ్‌ల ట్రెండ్ ఇటీవల ఒక మాస్ వైబ్‌గా మారింది. అభిమానులు తమ ఫేవరెట్ హీరోల పాత బ్లాక్‌బస్టర్లను 4%ఖ% టెక్నాలజీతో మళ్లీ థియేటర్లలో చూసి ఆస్వాదిస్తున్నారు. ఈ ట్రెండ్‌లో ఎన్నో సినిమాలు మంచి వసూళ్లను సాధించగా, రీ రిలీజ్‌లకు ప్రత్యేక మార్కెట్ ఉన్నదని నిరూపించాయి. ఇప్పుడు ఈ ఫీల్డ్‌లో ఇండియన్ సినిమా దిశను మార్చిన చిత్రం అడుగుపెడుతోంది. అదే బాహుబలి. అయితే, ఇక్కడ ఓ విషయం గుర్తు పెట్టుకోవాలి. మేకర్స్ పాత ప్రింట్‌ను మళ్లీ విడుదల చేయకుండా కొత్త హంగులతో బాహుబలి: ది ఎపిక్ పేరుతో చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఈ స్పెషల్ వెర్షన్‌లో సినిమాటిక్ అప్‌గ్రేడ్స్‌తో పాటు ఇప్పటివరకు ఎవరూ చూడని కొన్ని కొత్త సన్నివేశాలు (అన్‌సీన్ షాట్స్) కూడా ఉంటాయి. ఈ కొత్త కంటెంట్, ఇప్పటికే వందల సార్లు 'బాహుబలి'ను చూసిన ప్రేక్షకులకు కూడా ఒక కొత్త అనుభూతిని ఇస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. రీ రిలీజ్ ప్లానింగ్ వెనుక పెద్ద వ్యూహం ఉంది. చిత్రంతో రాజమౌళికి ప్రపంచవ్యాప్తంగా వచ్చిన గుర్తింపును ఈ ప్రాజెక్ట్‌కు బూస్ట్‌గా ఉపయోగించాలనే ప్లాన్ ఉంది. జక్కన్న మేకింగ్ స్టైల్‌ను ఇష్టపడే గ్లోబల్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తూ, ఓవర్సీస్‌లో భారీ ప్రమోషన్లతో ఈ 'ఎపిక్' వెర్షన్‌ను విడుదల చేయాలని చూస్తున్నారు. రాజమౌళి బ్రాండ్ ఇమేజ్ ఈ రీ రిలీజ్‌కు ప్రధాన అస్సెట్‌గా మారనుంది. రీ రిలీజ్ మార్కెట్‌లో ఇప్పటికే కొన్ని సినిమాలు తమ రికార్డులను సృష్టించాయి. తమిళంలో 'గిల్లి' 4%ఖ% వెర్షన్ 32.50 కోట్లు, తెలుగులో 'ఖలేజా' 10.78 కోట్లు, 'మురారి' 8.90 కోట్లు, 'గబ్బర్ సింగ్' 8.01 కోట్లు వసూళ్లు సాధించాయి. ఇతర రీ రిలీజ్‌లు కూడా కొంత మేర విజయం సాధించాయి. అయితే మధ్య కాలంలో రీ రిలీజ్ సినిమాలకు ముందునున్నంత రెస్పాన్స్ లేదు. ఇప్పటికే 'బాహుబలి'ను థియేటర్స్, టీవీ, ఓటీటీలో ఎన్నోసారి చూసిన అభిమానులు కేవలం పాత సినిమాను మళ్లీ థియేటర్‌లో చూడడానికి రావడం కష్టం. కాబట్టి, మేకర్స్ చెప్తున్న కొత్త కంటెంట్ మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకుంటే సినిమా క్లిక్ అయ్యే అవకాశం ఉంది.

# ఆ ఎక్స్‌పీరియన్స్ మాటల్లో చెప్పలేను



మరాఠీ ముద్దు గుమ్మ రిద్ధి కుమార్.. ప్రస్తుతం 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మోస్ట్ వెయిటెడ్ మూవీ వచ్చే ఏడాది సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 9 రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ రిద్ధి కుమార్ డార్లింగ్ (ప్రభాస్)పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. 'ప్రభాస్ నటించిన 'రాధే శ్యామ్' చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన నేను.. ఇప్పుడు ది రాజాసాబ్‌లో ఆయన పక్కన హీరోయిన్‌గా చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇది నాకు చాలా స్పెషల్ ప్రాజెక్ట్. ఈ సినిమా ఎక్స్‌పీరియన్స్ నిజంగా ఎంతో అద్భుతంగా ఉంది. టైటిల్‌కు తగిన విధంగా షూటింగ్ సెట్స్‌ను చాలా గ్రాండ్‌గా ఏర్పాటు చేశారు. ఇక డార్లింగ్ గురించి అయితే చెప్పక్కరలేదు. ప్రభాస్ నిజంగా చాలా మంచి వ్యక్తి. ఆయనతో పని చేయడం ఎంతో ఈజీగా ఉంటుంది. ఆయన చాలా స్వీట్. ఎదుటివాళ్లను అర్థం చేసుకునే వ్యక్తి. అవసరమైన చోట సహాయం చేస్తారు.. అలాగే ఎంతో కష్టపడతారు. రాజాసాబ్ సినిమాను కచ్చితంగా మీరు అందరూ ఎంజాయ్ చేస్తారు' అని చెప్పుకొచ్చింది. కాగా.. ది రాజాసాబ్ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్ కూడా హీరోయిన్‌గా నటిస్తుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,